Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సాహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్కూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను

• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్సీ ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 343 | హైదరాబాద్ | శుక్రవారం 30 అక్టోబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



అర్నబ్ విధ్వంసం

- ఏపీ, ఒడిశా, ఛతీస్‌గఢ్ రాష్ట్రాల్లో బీభత్సం
- తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఎంపీ, జార్ఖండ్‌లో భారీ వర్షాలు
- హౌరా మార్గంలో 9 రైళ్లు రద్దు.. 14 దారి మళ్లింపు
- లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం
- భారీ విపత్తులో సహాయం చేస్తాం: హోమంత్రి అమిత్‌షా

న్యూఢిల్లీ/అమరావతి, అక్టోబరు 29 (ప్రజాతీర్పు)

బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నబ్ తుఫాన ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛతీస్‌గఢ్ -2వ పేజీలో



చలో ఢిల్లీ తగ్గేదేలే!

- బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా మార్చ్ ఆగదు
- పోలీసులు, లాఠీలకు భయపడొద్దు
- దేశ ఆత్మ రక్షణ కోసమే ఈ పోరాటం
- 1న రాజకీయాలకతీతంగా తరలిరండి

న్యూఢిల్లీ, అక్టోబరు 29 (ప్రజాతీర్పు)

బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా.. నవంబర్ 1న చలో ఢిల్లీ మార్చ్ నిర్వహించి తీరుతామని కాంగ్రెస్ అగ్రనేత -2వ పేజీలో



తెలంగాణ లక్ష్యాన్ని అభినందిస్తున్నా

- రాష్ట్రం నుంచి ఆస్ట్రేలియాకు తాండూరు కందిపప్పు ఎగుమతి
- నిజామాబాద్ పసుపుకు మంచి డిమాండ్
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

హైదరాబాద్, అక్టోబరు 29 (ప్రజాతీర్పు)

తెలంగాణ నిర్దేశించుకున్న తెలంగాణ రైజింగ్- 2047' లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. లక్ష్య సవాలుతో కూడుకున్నదే -2వ పేజీలో

'కొండా' వ్యూహం ఏమిటో?

- ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి..
- రాజకీయాల్లో బిగ్ ట్విస్ట్
- కేటీఆర్‌కు క్షమాపణలు..
- బీఆర్ఎస్ వైపు చూస్తున్నారా?
- వదులుకోవడానికి ఇష్టపడని కాంగ్రెస్
- కీలక పదవులు ఇవ్వాలనే యోచన

తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై గతంలో తాను చేసిన వ్యక్తిగత, నిరాధార వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణలు చెబుతూ మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే కొండా సురేఖ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేయడం చర్చనీయాంశమైంది. అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలోనే విమర్శలు చేశానని, కేటీఆర్‌ను గానీ ఆయన కుటుంబ సభ్యులను గానీ బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేస్తూ ఆమె చింతిస్తున్నట్లు పేర్కొన్నారు.

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



మంత్రివర్గం నుంచి బర్తరఫ్ అయిన తర్వాత తెరచాటుకు వెళ్లిన కొండా దంపతులు ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి రావడం బిగ్ ట్విస్ట్‌గా మారింది. ఆమె అడుగులు ఎటు పడుతున్నాయన్నది హాట్ టాపిక్‌గా నిలిచింది.

కొండా ఎమ్మన్నారంటే..

'బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిపై గతంలో నేను చేసిన కొన్ని వ్యక్తిగత వ్యాఖ్యల పట్ల వివరణ ఇవ్వాలని అనుకుంటున్నాను. అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో, ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలో ఆ విధంగా మాట్లాడానే తప్ప ఉద్దేశపూర్వకంగా కాదు. ఆనాడు నేను చేసిన కొన్ని నిరాధారమైన వ్యాఖ్యలు చేయకుండా ఉండవలసింది. కేటీఆర్ గారిని లేదా ఆయన కుటుంబ సభ్యులను బాధపెట్టాలని గానీ, వారి ప్రతిష్టకు భంగం కలిగించాలనే దురుద్దేశం గాని నాకు ఎంతమాత్రం లేవు. నా వ్యాఖ్యలు వారిని గానీ, వారి కుటుంబ సభ్యులను గానీ నొప్పించి ఉంటే అందుకు చింతిస్తూ, ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నాను.' అని కొండా సురేఖ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

మళ్లీ గులాబీగూటికి?

కొద్దిరోజుల క్రితమే కాంగ్రెస్ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పించిన నేపథ్యంలో హఠాత్తుగా కేటీఆర్‌కు క్షమాపణలు చెప్పడం వెనక రాజకీయ ప్రాధాన్యత ఉందనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ పరిణామాల క్రమంలో సురేఖ మళ్లీ గులాబీ గూటికి చేరుతారా అనే ప్రశ్న రాజకీయ వర్గాల్లో వస్తోంది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన కోర్టులో వేసిన పరువు నష్టం దావాను ఉపసంహరించుకునేలా చేయడమే ఈ క్షమాపణల వెనుక ప్రధాన ఉద్దేశమని భావిస్తున్నారు.

కాంగ్రెస్‌లో మంత్రి పదవిని కోల్పోయిన తర్వాత చట్టపరమైన సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు సురేఖ ఈ అడుగు వేసినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, మరోవైపు తాను కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తి లేదని కొండా సురేఖ ఇప్పటికే స్పష్టం చేశారు. పదవులు ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని, భవిష్యత్తు ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫునే పోటీ చేస్తానని ఆమె మీడియా ముఖంగా వెల్లడించారు.

వదులుకోవడానికి సిద్ధంగా లేని కాంగ్రెస్..

కొండా సురేఖను పార్టీలో కొనసాగించడంతో పాటు, ఆమె రాజకీయ ప్రాధాన్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ నాయకత్వం ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఐదుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన నేతగా, బీసీ మహిళా నాయకురాలిగా కొండా సురేఖకు వరంగల్ ప్రాంతంలో ప్రత్యేక రాజకీయ గుర్తింపు ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆమె పార్టీకి దూరమైతే బీసీ వర్గాల్లో ప్రతికూల సంకేతాలు వెళ్లే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా, ఈ పరిణామాన్ని బీజేపీ, బీఆర్ఎస్ వంటి ప్రతిపక్షాలు రాజకీయంగా తమకు అనుకూలంగా మలుచుకునే అవకాశం కూడా లేకపోలేదని కాంగ్రెస్ అధిష్టానం అభిప్రాయపడుతోంది. కొండా సురేఖకు శాసనసభ డిప్యూటీ స్పీకర్ పదవి, కొండా మురళికి ఆర్టీసీ వంటి కీలక సంస్థకు చైర్మన్ పదవి ఇచ్చే అవకాశాలపై చర్చ జరుగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. మరి కొండా దంపతులు ఎటువైపు అడుగులు వేస్తారన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

హౌరా.. హౌరీ..

తెలంగాణ రాజకీయం రక్తికడుతోంది. ఎవరికి వారు వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ఇప్పటి నుంచే టార్గెట్లు ఫిక్స్ చేసుకుని తమదైన వ్యూహాలకు పదును పెడుతున్నారు. గత ఎన్నికల్లో విజయం సాధించిన సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం మూడేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకోనుంది. సీనియర్లను కాదని అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్‌రెడ్డి పార్టీలో ప్రభుత్వంలో సొంత చరిష్మ పెంచుకుంటున్నారు.

- కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్
- ఉనికి కోసం బీజేపీ ఆరాటం
- ఎక్కడా తగ్గని రేవంత్‌రెడ్డి
- మూడేళ్ల పాలన సక్సెస్
- నెక్ట్ ఎన్నికలే టార్గెట్‌గా బీఆర్ఎస్
- రంగంలో కేటీఆర్.. హరీశ్
- సంస్థాగతంగా బలపడుతున్న బీజేపీ
- అధికారం మాదేనంటున్న కమలం

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఇటు ప్రజల్లో .. అటు అధిష్ఠానం వద్ద మంచి మార్కులే దక్కించుకుంటున్నారు. తన ప్రధాన శత్రువును టార్గెట్ చేస్తూ విమర్శల వర్షం కురిపిస్తున్నారు. సొంత పార్టీలో కొందరు ఆయనను వెనక్కులాగేందుకు ప్రయత్నిస్తున్న ప్రతిసారి కివిక్స్ పక్షిలా ఆయన తన హవాను పెంచుకుంటూ పొతున్నారు. ప్రజాసంక్షేమంలో ఆయన వేస్తున్న అడుగులు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దగ్గర చేస్తున్నాయి. రేవంత్ అధికారం చేపట్టి మూడేళ్లు కావొస్తుండగా, ఆయన పాలనకు ఎంతోకొంత మంచి మార్కులే పడుతున్నాయి. అయితే, పూర్తిస్థాయిలో కాంగ్రెస్‌పై ప్రజలు సంతృప్తిగా ఉన్నారా? ఇప్పటికిప్పుడు మరో పార్టీకి ఓటు వేస్తారా అన్నది ఇదమిత్థంగా చెప్పలేని పరిస్థితి ఉంది. క్షేత్రస్థాయిలో సీఎంపై కొంత పాజిటివ్ ధోరణి ఉన్నా.. కిందిస్థాయి నాయకులు కొంత అసంతృప్తిని మూటగట్టుకుంటున్నారని భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ముందున్న టాస్క్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. దాదాపు తెలంగాణలోని సగం జిల్లాల పట్టభద్రుల ఓటర్లు



తమ ఓటు హక్కును వినియోగించుకునే ఈ ఎన్నికల్లో విజయం సాధించి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం పట్టు సడలలేదని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చాటి చెప్పేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. రెండు స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ఈ రెండు స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్, మరొకటి బీజేపీ ఖాతాలో ఉండగా, వాటిని సొంతం చేసుకుంటే తిరుగే ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వ్యూహాలు పన్నుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజా ప్రభుత్వాన్ని ఇరకాటంలో -2వ పేజీలో



మల్లన్న సాగర్‌పై బ్లాస్టింగ్ కుట్ర

150 మీటర్ల దూరంలోనే అర్ధరాత్రి పేలుళ్లు

- పేలుళ్ల దాటికి కట్ట నుంచి నీళ్లు బయటకు వస్తున్నాయి
- కట్ట భద్రతతో చెలగాటమా?
- బ్లాస్టింగ్స్ ఆపి, బాధ్యులపై కేసులు పెట్టాలి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

గజ్వేల్/కొండపాక, అక్టోబరు 29 (ప్రజాతీర్పు)

మల్లన్న సాగర్ రిజర్వాయర్‌ను దెబ్బతీసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు -2వ పేజీలో

ప్రజల గొంతు నొక్కడం

పబ్లిక్ హియరింగా?

- మూసీ సుందరీకరణ ముసుగులో రూ.లక్షన్నర కోట్ల లూటీకి కుట్ర: కేటీఆర్
- సాగు, తాగునీటికి దిక్కులేదు.. మూసీకి 10 టీఎంసీలు తెస్తారా?
- డీపీఆర్ లేని సుందరీకరణ ప్రాజెక్టుపై న్యాయ పోరాటం చేస్తాం
- గ్లోబల్ సమ్మిట్ కాదు.. గోబెల్స్ సమ్మిట్

హైదరాబాద్, అక్టోబరు 29 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలో కరువు లేదంటూనే మూసీ సుందరీకరణ పేరిట రేవంత్ ప్రభుత్వం వేలాది ఎకరాల భూమిని లూటీ చేసేందుకు ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రజల గొంతు నొక్కుతూ సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) లేకుండా 'పబ్లిక్ హియ రింగ్' తంతును



ముగించే ప్రయత్నాలు జరుగు తున్నాయని మండిపడ్డారు. ఓ వైపు కరువుతో అల్లాడుతుంటే రూ.లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు టెండర్లు పిలవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఓ వైపు పశుగ్రా -2వ పేజీలో

మల్లన్న సాగర్‌పై బ్లాస్టింగ్ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర ఆరోపణలు చేశారు. మూసీ సుందరీకరణకు నీటిని తరలించేందుకు పైప్‌లైన్లు, పంప్‌హౌస్ నిర్మాణం పేరుతో రిజర్వాయర్ కట్టకు కేవలం 150 మీటర్ల దూరంలోనే అనుమతులు లేకుండా అర్ధరాత్రి భారీ బ్లాస్టింగ్స్ చేస్తున్నారని మండిపడ్డారు.తాజా వార్తలు సేవ తిప్పారం గ్రామస్థుల ఫిర్యాదుతో గురువారం మల్లన్న సాగర్ కట్టను, పేలుళ్లు జరుగుతున్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. కట్ట ఎత్తు 40 మీటర్లు కాగా, నిబంధనల ప్రకారం 400 మీటర్ల పరిధిలో బ్లాస్టింగ్స్ చేయకూడదని, అయినప్పటికీ నిబంధనలను తుంగలో తొక్కి పేలుళ్లు జరుపుతున్నారని ఆరోపించారు. గత రెండు, మూడు నెలలుగా 16 నుంచి 20 మీటర్ల లోతులో తవ్వకాలు చేపట్టి భారీ బండరాళ్లను పేల్చివేస్తున్నారని తెలిపారు.పేలుళ్ల ధాటికి కిలోమీటరు దూరంలోని తిప్పారం గ్రామంలో ఇండ్ల గోడలకు పగుళ్లు వస్తున్నాయని, కట్ట సమీపంలో సీపేజీ పెరిగిందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేళ్ల కు అనుమతులపై పోలీస్, రెవెన్యూ అధికారుల వద్ద స్పష్టత లేదని, పనులు నిలిపివేయాలని ఇరిగేషన్ అధికారులు జలమండలికి లేఖ రాసినా పట్టించుకోవడం లేదని హరీశ్‌రావు విమర్శించారు. ఇంతటి భారీ పేలుళ్లు ఎవరి అండతో జరుగుతున్నాయని ప్రశ్నించారు.మల్లన్న సాగర్ భద్రతపై నిపుణులైన ఇంజినీర్లతో తక్షణమే పరిశీలన జరిపించాలని డిమాండ్ చేశారు. మరోవైపు సుమారు 60 ఎకరాల భూసేకరణలో దళిత అసైన్డ్ రైతులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం అర్హులైన రైతులందరికీ న్యాయం చేసి, ఎకరాకు కనీసం రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిహారంపై పునఃసమీక్ష చేయకపోతే రైతుల పక్షాన ప్రత్యక్ష పోరాటం చేస్తామని హెచ్చరించారు.

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కు బహిరంగ లేఖ రాస్తున్నట్లు హరీశ్‌రావు వెల్లడించారు. అక్రమ బ్లాస్టింగును వెంటనే నిలిపివేయాలని, బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని, సంబంధిత కాంట్రాక్టర్, ఏజెన్సీపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పేలుళ్లతో దెబ్బతిన్న ఇం డ్లకు నష్టపరిహారం చెల్లించి బాధితులకు న్యా యం చేయాలని కోరారు. మల్లన్న సాగర్ క ట్టకు నష్టం జరిగితే జలమండలి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అయన వెంట దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, బక్కి వెంకటయ్య ఉన్నారు.

ప్రజల గొంతు నొక్కడం పబ్లిక్ హియరింగా?

(మొదటి పేజీ తరువాయి)

సానికి కూడా కొరత ఉంటే మరోవైపు మల్లన్న సాగర్ నుంచి 10 టీఎంసీల నీటిని తెచ్చి మూసీలో పోసి రేవంత్ సుంద రీకరణ పేరిట హడావుడి చేస్తున్నాడని మండి పడ్డారు.క్రాప్ హాలిడే ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికే ప్రజలు హాలిడే ఇవ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. 'కృష్ణా గోదావరి నదుల్లో వేయి టీఎంసీలను నిర్లక్ష్యంతో దిగువకు వదిలేసిన రేవంత్ ప్రభుత్వం 365 కరువు మండలాలను ప్రకటించింది. పొరుగున ఉన్న తమిళనాడులో 35 శాతం, కర్ణాటకలో 30 శాతం లోటు వర్షపాతం నమోదైనా కరువు లేదు.ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పిస్తామంటూ రేవంత్ ప్రభుత్వం రైతులను కూలీలుగా మారుస్తోంది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు తెర మీదకు వచ్చింది మొదలు కుని బాధితుల పక్షాన బీఆర్ఎస్ గళమెత్తుతూ వస్తోంది. బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు సబిత, సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, పార్టీ నేతలు కార్తీక్‌రెడ్డిని పబ్లిక్ హియరింగ్‌కు వెళ్ల కుండా అడ్డుకోవడం దుర్మార్గం.రాష్ట్రంలో ఏం జరుగు తుందో రాహుల్‌గాంధీ తెలుసు కోవాలి' అని కేటీఆర్ పేర్కొన్నారు.

దోపిడీని అడ్డుకోవడంలో తగ్గేది లేదు

'రేవంత్ అహంకారపూరిత మనస్తత్వం వల్లే రాష్ట్రంలో నీటి ఎద్దడి ఏర్పడింది. కాంగ్రెస్ పాలనలో కరెంటు ఉండదని తేలి పోయింది. సాయంత్రం 6 గంటల తర్వాత విద్యుత్ ఇవ్వలే మంటూ ఐటీ కంపెనీలకు ఫోన్లు చేస్తున్నారు. ఎన్ని కలకు ముందు డిక్లరేషన్లు ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు పంటలు వేయొద్దని రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్లు తీసుకుంటోంది. తాగునీరు లేక హైదరాబాద్ నుంచి వలసలు వెళ్లే పరిస్థితులు ఉన్నాయి. అధికారం చేపట్టి మూడేళ్లుగా కాంగ్రెస్ చేస్తున్న దోపిడీని అడ్డుకోవడంలో వెనక్కి తగ్గేది లేదు' అని కేటీఆర్ చెప్పారు. 'ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ పేరిట హడావుడి చేస్తోంది.అది గోబెల్స్ సమ్మిట్. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడులు, ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి' అని కేటీఆర్ అన్నారు. 'నిజం నిలకడ మీద తెలు స్తుంది. నా మీద తప్పుడు వార్త ప్రచురించిన ఈనాడు క్షమాపణ చెప్పింది. మొన్న ఒక పత్రిక క్షమాపణ చెప్పింది. ఈ రోజు ఓ మాజీ మంత్రి చెప్పారు. ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా-- ఈ రేస్ తదితరాలపై మాపై తప్పుడు ఆరోపణలు చేసినవారంతా భవిష్యత్తులో వరుసగా క్షమాపణలు చెప్పాల్సిందే' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో మాజీ మంత్రి సబిత, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి పాల్గొన్నారు.

తెలంగాణ లక్ష్యాన్ని అభినందిస్తున్నా

(మొదటి పేజీ తరువాయి)

అయినా సమష్టి కృషితో సాధించొచ్చని పేర్కొన్నారు. రాష్ట్రం లో ఫార్మా, అంతరిక్షం, ఏరోస్పేస్, రక్షణ, ఎలక్ట్రానిక్స్, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, ఆహార శుద్ధి, పరిశోధన, ఆవిష్క రణలరంగాల్లో విస్తృత అవకాశాలున్నాయని చెప్పారు. తాజా వార్తలు సేవతెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - కర్టెన్ రైజర్ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పెట్టుబడులు పెట్టే ముందు పారిశ్రామికవేత్తలు ప్రధానంగా ఆశించేది విధానాల్లో స్థిరత్వం, నిబంధనల్లో స్పష్టత, వ్యాపార నిర్వహణలో పారదర్శకతేనని పేర్కొన్నారు. ఇందుకు కాకతీయుల కాలం నాటి ఉదాహరణను ప్రస్తావించారు. క్రీ.శ. 1244లో గణపతిదేవుడు మోటుపల్లి ఓడరేవులో జారీ చేసిన అభయ శాసనం సముద్ర వాణిజ్యంలో కీలక సంస్కరణలకు నాంది పలికిందని గుర్తు చేశారు.2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలోనే ప్రపంచంలో మొదటి ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ నిలిచిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మధ్య ఆసియా సంక్షోభం వంటి సవాళ్లు ఎదురవుతున్నా అంచనాలను అధిగమించి ఎగుమ తులు పెంచామన్నారు. పథకాలు చూడండి

ప్రపంచస్థాయి మార్కెట్లకు తెలంగాణ ఉత్పత్తులు

తెలంగాణ ఉత్పత్తులకు ప్రపంచస్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు ఉన్నాయని కేంద్ర మంత్రి పీయూష్ తెలిపారు. రాష్ట్రం నుంచి ఎగుమతులు పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. అత్యధిక ఎగుమతి సామర్థ్యం ఉన్న 50 ఉత్పత్తులు, సేవలను గుర్తించాలని చెప్పారు.తెలంగాణలోని జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో మరింత గుర్తింపు వచ్చేలా నాణ్యమైన ప్యాకేజింగ్, బ్రాండింగ్, ఉత్పత్తుల మూలాలను గుర్తించే ట్రేసబిలిటీ వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు. తాండూరు కందిపప్పు, చపాటా మిర్చి, నిజామాబాద్ పసు పు వంటి ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్లలో మంచి అవకాశాలున్నాయని పేర్కొన్నారు. ఇటీవల తాండూరు ఎర్ర కందిపప్పు ఉత్పత్తులను హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియాకు ఎగుమతి చేయడం తెలంగాణ ఉత్పత్తులకు ఉన్న అవకాశాలకు నిదర్శనమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.సిటీ గైడ్స్ చూడండి

ఫార్మా రంగానికి అధిక ప్రాధాన్యం..

ఫార్మా రంగంలో మరింత ఉన్నత స్థాయికి తెలంగాణ ఎదగాలని కేంద్రమంత్రి గోయ ల్ ఆకాంక్షించారు. జనరిక్ ఔషధాల తయారీకి మాత్రమే పరిమితం కాకుండా, అధిక విలువ కలిగిన బ్రాండెడ్, వినూత్న ఔషధాలు, బయోసిమిలర్ల తయారీపై దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అంతరిక్షం, విమా నయాన రంగాలు, విమాన విడిభాగాల తయారీ, నిర్వహణ-మరమ్మతు సేవలు(ఎంఆర్ఓ), రక్షణ పరికరాలు, ఎలక్ట్రానిక్స్, కృత్రిమ మేధ, క్వాంటం కంప్యూటింగ్, మెషీన్ లెర్నింగ్ రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులను ప్రోత్సహించాలని చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి కేంద్రం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. మ్యాప్‌లు చూడండిజహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ, వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ అభివృద్ధిని ప్రస్తావించారు. దీపావళి వేళ ఒక్కో దీపం వెలిగించడం ద్వారా వెలుగులు విస్తరించినట్లే.. ఒక్కో పెట్టుబడి, ఒక్కో ఎగుమతి, ఒక్కో కొత్త ఉద్యోగం, ఒక్కో స్టార్టప్ దేశాభివృద్ధికి దోహదపడతాయన్నారు. భారత్, తెలంగాణ భవి ష్యత్తు ఉమ్మడి కృషిపైనే ఆధారపడి ఉందన్నారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదా రులు తెలంగాణలోని అవకాశాలను పరిశీలించి, దీర్ఘకాలిక భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకోవాలని ఆహ్వానించారు.ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావా లని ఆకాంక్షించారు.

హోరా.. హోరీ..

(మొదటి పేజీ తరువాయి)

పెడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి టార్గెట్‌గా వారు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ఇటు నాయకులను, అటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పోరాటానికి సిద్ధమవుతున్నారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్ర ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటు వేసేలా కార్యచరణతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే పార్టీ అధినేత కేసీఆర్ రాజకీయాల్లో యాక్టివ్ కానున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాదయాత్రకు ప్లాన్ చేస్తున్నారు. తాజాగా తమ సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకోవడంతో పాటు మరో స్థానంపైనా కన్నేశారు. ఈ రెండు స్థానాల్లో విజయం సాధిస్తే వచ్చే సాధారణ ఎన్నికలకు మంచి బూస్టింగ్‌గా మారుతుందని భావిస్తున్నారు. అంతేకాకుండా మూడుగా మారిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మళ్లీ సత్తా చాటాలని, మూడు స్థానాల్లో పాగా వేయాలని కేటీఆర్ ప్లాన్ చేస్తూ నగర ఓటర్లకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో తాము చేసిన అభివృద్ధిని ప్రచారం చేస్తున్నారు. ఇక బీజేపీ సైతం తెలంగాణలో పట్టుకోసం ప్రయత్నిస్తోంది. నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ అని సాక్ష్యాత్తు ప్రధాని నరేంద్రమోదీ ట్వీట్ చేసి ఉన్న నేపథ్యంలో జాతీయ నాయకులు తెలంగాణపై ఫోకస్ పెట్టారు. అయితే, స్థానికంగా నాయకత్వ లోపమో.. లేక మరే కారణమో కానీ దేశవ్యాప్తంగా బీజేపీకి ఉన్న బజ్ తెలంగాణలో మాత్రం తీసుకురాలేకపోతున్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు గత ప్రభుత్వంపై, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల వర్షంతో తమదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. కనీసం ఒక్క పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటును మళ్లీ దక్కించుకోవడంతో పాటు గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటాలని కమలనాథులు ప్రయత్నిస్తున్నారు. మొత్తంగా చూసుకుంటూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఇలా ఎవరికి వారు వచ్చే సాధారణ ఎన్నికల కోసం ఇప్పటి నుంచి వ్యూహాలకు పదును పెడుతున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నారు.

అర్నబ్ విధ్వంసం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాల్లో గురువారం విధ్వంసం సృష్టించింది. ఈ మూడు రాష్ట్రాల్లో గురువారం కుంభవృష్టి కురిసింది. తెలంగాణ, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. ఒడిశాలోని గంజాం, గజపతి జిల్లాల్లో సుమారు 550 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో వాగులు, వంకలు, చెరువులు, బహుదా, రుషికుల్య నదులు ఉప్పొంగాయి .మ్యాప్‌లు చూడండిఆకస్మిక వరదలు ముంచెత్తడం తో దాదాపు 500 గ్రామాలు జలమయం అయ్యాయి. జాతీయ రహదారి కొట్టుకుపోయింది. దీంతో భారత కోస్ట్ గార్డ్‌లు రంగంలోకి దిగి ప్రజలను విమానాల్లో రక్షించారు. శ్రీకాకులంలో రైల్వేట్రాక్ నీటమునగడంతో హౌరా మార్గం లో 9 రైళ్లు రద్దు చేయగా, మరో 14 రైళ్లను దారి మళ్లిం చారు. ఏపీతో సహా ఆయా తుఫాన్ రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఏపీలో 10,000కు పైగా చెట్లు కూలాయి. ఈ భారీ విపత్తు సమయంలో అన్నివిధాలా సహాయం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లోని తీరప్రాంత జిల్లాల్లో ఇంకా వర్షాలు కురుస్తున్నాయి.సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. తుఫాను వల్ల కూలిపో యిన 10వేల కు పైగా చెట్లను రెస్క్యూ బృందాలు తొలగి స్తోంది. నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే ఆపరేషన్లు, విద్యుత్ ప్రమాదా ల ను తొలగించడంతోపాటు, కూలిపోయిన చెట్లను, రహ దా రి అడ్డంకులను తొలగించడానికి, సహాయక, తరలింపు చర్యలకు సహాయపడటా నికి, అగ్నిప్రమాదా లకు స్పందిం చడానికి బృందాలను మోహరించినట్లు ప్రభుత్వం తెలిపింది.

ఒడిశాను ముంచేసిన తుఫాన్

అర్నాబ్ తుఫాను ఒడిశాను నిండి ముంచేసింది. కురుస్తున్న భారీ వర్షాలు, ఆకస్మిక వరదలతో గంజాం జిల్లాలోని 300 గ్రామాలకు పైగా జలమయం అయ్యాయి. దీంతో కోస్టుగార్డు బృందాలు రంగంలోకి దిగి, అక్కడి ప్రజలను విమానాల ద్వారా తరలిస్తున్నారు. ప్రధాన కార్యదర్శి అను గార్గ్ మాట్లాడుతూ, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డిఆర్ఎఫ్), ఒడిశా విపత్తు త్వరిత కార్యాచరణ దళం బృందాలు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేస్తున్నాయని తెలిపారు.రుషికుల్య నది పొంగిపొర్లి, సమీప పట్టణాలు, గ్రామాలను ముంచెత్తిం ది. గంజాం జిల్లాలో అత్యంత తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతాలలో సోరడ, అస్కా, దిగపహండి బ్లాక్‌లు ఉన్నాయి. అంతేకాకుండా పొరుగు రాష్ట్రమైన ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో రైలు సేవలకు అంతరాయం కలిగిందని ఆయన తెలిపారు. శ్రీకాకుళంలో ఒక రైల్వే వంతెన నీట మునిగిపోవడంతో, ఇరువైపులా రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయని గార్గ్ చెప్పారు. జాతీయ రహదారి కొట్టుకుపోవడం, రైలు సర్వీసులకు అంతరాయం కలగడంతో, భారత కోస్ట్ గార్డ్‌లు రంగంలోకి దిగారని తెలిపారు. మ్యాప్‌లు చూడండి

గంజాం జిల్లాలో 546 మి.మీ వర్షాపాతం

గురువారం గంజాం జిల్లాలోని పాత్రపూర్లో 546 మి.మీపైగా, కంధమాల్లోని జి.ఉదయగిరిలో 462.4 మి.మీ, సనఖేముండిలో 388 మి.మీ, రైకియాలో 384.8 మి.మీ, సోరాడలో 375 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఎస్ఆర్సీ తెలిపింది. అలాగే చికిటిలో 309.2 మి.మీ, మోహనాలో 307.6 మి.మీ, దారింగ్బాడి, చకపాద్లలో 273 మి.మీ, 249 మి.మీ వర్షపాతం నమోదైంది. గంజాం జిల్లాలో 42,500 మంది, గజపతి జిల్లాలో 20వేల మంది ప్రజలు ప్రభావితమయ్యారు.

9 రైళ్లు రద్దు, 14 దారి మళ్లింపు

ఒడిశాలోని గంజాం జిల్లాలో రెండు వంతెనల వద్ద ఉప్పొంగిన బహుదా నది ప్రమాద స్థాయిని దాటింది. దీంతో హౌరా మార్గంలో రైలు సేవలకు తీవ్ర అంతరాయం కలిగించింది. దీంతో తొమ్మిది రైళ్లు రద్దు కాగా, మరో 14 రైళ్లను దారి మళ్లించినట్లు అధికారులు తెలిపా రు. భారీవర్షాల వల్ల బహుదా, రుషికుల్య నదులు ఉప్పొంగాయి. దీంతో తూర్పు తీర రైల్వే ప్రకారం, భువనేశ్వర్ కలిపే వందే భారత్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ ట్నం ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్, ఒడిశా రాజధాని, తెలంగాణలోని సికింద్రాబాద్ మధ్య నడిచే విశాఖ ఎక్స్‌ప్రెస్‌తో సహా పలు ప్రధాన రైళ్లను రద్దు చేశారు. విశాఖపట్నం డివిజన్‌లో ఇచ్ఛాపురం మార్గంలో రెండు వంతెనల వద్ద నీరు ప్రమాద స్థాయికి మించి ప్రవహించడంతో రైలు సేవలకు అంతరాయం ఏర్పడింది. అలాగే అర్నబ్ ప్రభావంతో గురువారం మధ్యప్రదేశ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, తెలంగాణ ప్రాంతాల్లో కూడా చిరుజల్లులు, మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణం చల్లబడింది. ఈ రాష్ట్రాల్లోని తుఫాన్ ప్రభావిత జిల్లాలో శనివారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది.



సైబర్ మోసాల బాధితులకు పరిహారం!

- బ్యాంకుల నిర్లక్ష్యం వల్ల మోసాలు జరిగితే పరిహారం చెల్లించాలి
- అది బాధితులు కోల్పోయిన మొత్తానికి తగ్గకుండా ఉండాలి
- అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: డిజిటల్ మోసాల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. బ్యాంకులు తగిన శ్రద్ధ వహించడంలో విఫలం కావడం వల్లే డిజిటల్ నేరం జరిగినట్లు దర్యాప్తులో తేలితే.. మోసపోయిన బాధితులకు వారు కోల్పోయిన కనీస మొత్తాన్ని పరిహారంగా చెల్లించేలా బ్యాంకులను జవాబుదారీగా చేయాలని పేర్కొంది. దేశంలో సైబర్ నేరాలు 50 శాతం తగ్గినప్పటికీ ఈ ఏడాది ఇప్పటివరకు బాధితులు రూ.800 కోట్లు నష్టపోయారని వెల్లడించింది. డిజిటల్ అరెస్టు కుంభకోణాలు, సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం గురువారం సుమోటోగా విచారణ చేపట్టింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) ప్రతిపాదిత నియంత్రణ చట్టంలో పరిహారం, నివారణ చర్యలు, సంస్థాగత జవాబుదారీతనానికి సంబంధించి అమలు చేయదగిన నిబంధనలను చేర్చాలని పేర్కొంది. ఈ ఆదేశాలను నవంబర్ 30 నాటికి నోటిఫై చేసి, డిసెంబర్ 31 నాటికి అమల్లోకి తీసుకురావాలని వెల్లడించింది. ప్రతిపాదిత ఆర్బీఐ నో యువర్ కస్టమర్(కేవైసీ) సవరణ ఆదేశాలను మొదట పరిశీలిస్తామని జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు.

శిక్షార్హమైన ఆదేశాలు జారీ చేస్తేనే..

డిజిటల్ అరెస్ట్ లేదా సైబర్ మోసాల వల్ల నష్టపోయిన బాధితులకు సదరు బ్యాంకులు తగిన పరిహారం చెల్లించేలా నిబంధనలు ఉండాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. బ్యాంకుల నిర్లక్ష్యం వల్లనే డిజిటల్ నేరం జరిగినట్లు తేలితే.. అప్పుడు బాధితులకు చెల్లించే పరిహారం వారు కోల్పోయిన మొత్తానికి తగ్గకుండా ఉండాలని ఉత్తర్వులో స్పష్టంచేసింది. బ్యాంకులకు స్పష్టమైన బాధ్యతలను నిర్దేశించాలని, నిబంధనలను పాటించని పక్షంలో తగిన చర్యలు తీసుకొనేలా చూడాలని ధర్మాసనం వెల్లడించింది. బ్యాంకులకు శిక్షార్హమైన ఆదేశాలు జారీ చేస్తే తప్ప, అవి తమ పద్ధతులను ఎన్నటికీ మార్చుకోవు అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఖాతాదారుని నిర్ధారిత లావాదేవీల చరిత్రకు విరుద్ధంగా ఉన్న లావాదేవీలను బ్యాంకులు తాత్కాలికంగా నిలిపివేయాలని చెప్పారు.

బ్యాంకులు 'రక్షణ గొడుగులు'

డిజిటల్ అరెస్టుల వల్ల ప్రజలు భారీగా నష్టపోతున్నారని, అయినప్పటికీ మనం ఇంకా బలమైన చర్యలు తీసుకోలేకపోతున్నామని జస్టిస్ సూర్యకాంత్ వెల్లడించారు. ఒక ఖాతాదారుడు తన సాధారణ బ్యాంకింగ్ కార్యకలాపాలకు విరుద్ధంగా పెద్ద మొత్తాన్ని అకస్మాత్తుగా బదిలీ చేయడానికి ప్రయత్నించినప్పుడు బ్యాంకులు ఎందుకు జోక్యం చేసుకోలేకపోయాయని సీజేఐ ప్రశ్నించారు. వినియోగదారులకు బ్యాంకులు 'రక్షణ గొడుగులు'గా అభివరి?ఇంచారు. బ్యాంకుల వద్ద ఖాతాదారుల సమాచారం ఉంటుందని, ఖాతా నుంచి డబ్బు బయటకు వెళ్లేలోపే మోసాన్ని నివారించడానికి ఆ సమాచారాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. కోట్ల రూపాయల లావాదేవీలు ఉండే వాణిజ్య ఖాతాలకు, సాధారణ వ్యక్తిగత ఖాతాలకు మధ్య వ్యత్యాసం ఉంటుందని గుర్తుచేశారు. ఒక వ్యక్తి అకస్మాత్తుగా ఆర్టీజీఎస్ ద్వారా పెద్ద మొత్తాన్ని బదిలీ చేయాలని ప్రయతి?నస్తే, దాన్ని అడ్డుకొనే యంత్రాంగం ఉండాలని పేర్కొన్నారు. ఆర్థిక సంస్థలు ఖాతాలను వాటి స్వభావం, లావాదేవీల సరళి ప్రకారం వర్గీకరించవచ్చని, అలాగే డిజిటల్ మోసాలను గుర్తించడానికి కృత్రిమ మేధ(ఏఐ) సహా సాంకేతికతను ఉపయోగించుకోవచ్చని సూచించారు. బ్యాంకులు జవాబుదారీతనం పాటించడం, సైబర్ నేరాల ద్వారా వచ్చిన సొమ్మును స్వీకరించడానికి లేదా బదిలీ చేయడానికి మ్యూల్ ఖాతాలను ఉపయోగించడం అనే రెండు అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సీజేఐ పేర్కొన్నారు.

చలో ఢిల్లీ తగ్గేదేలే!

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పోలీసులు, లాఠీలకు భయపడొద్దని, దేశ ఆత్మ అయిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికే ఈ పోరాటమని, రాజకీ యాలకతీతంగా ఈ ప్రత్యేక ర్యాలీకి తరలిరావాలని ఆయన ప్రజలకు, యువతకు, విద్యార్థి సంఘాలకు పిలుపునిచ్చారు. బీజేపీకి ఎలాంటి అరాచకాలు లేదా కుతంత్రాలు చేసే ధైర్యం ఉండబోదని పేర్కొన్నారు.శుక్రవారం సర్ రద్దు, సీఈసీ రాజీనామాపై రాజాజీ మార్గంలోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో 'ప్రజా అభిశంసన' కార్యక్రమాన్ని నిర్వహించను న్నారు. ప్రతిపక్ష ఇండీ కూటమి ఆధ్వర్యంలో నవంబర్ 1న రామ్‌లీలా మైదాన్‌లో జరగనున్న చలో ఢిల్లీ మార్చ్‌లో పాల్గొనాలని రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఈ మార్చ్, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, ఓట్ల దొంగతనానికి ముగింపు పలకడానికి, రాజ్యాంగా న్ని రక్షించుకోవడానికి ఉద్దేశించినదని ఆయన స్పష్టం చేశారు.రాజకీయాలతో సంబంధం లేకుండా, విద్యార్థి సంఘాలన్నీ ఇందులో పాల్గొనాలని గురువారం ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేవారు. ఇది దేశం కోసం జరుగుతున్న ఒక ప్రత్యేక నిరసన అని, రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికే ఈ పోరాటమని రాహుల్ గాంధీ తెలిపారు. 'నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ తీరుతో విసిగిపోయిన వారందరికీ, అలాగే ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరుకునే ప్రతి ఒక్కరికీ నేను ఆహ్వానం పలుకుతున్నా' అని అన్నారు.'పోలీసుల గురించి, లాఠీల గురించి చింతించకండి.- బీజేపీకి ఎలాంటి అరాచకాలు చేసే ధైర్యం ఉండదు. మాతో కలిసి నడవండి.- రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడుకోవడానికి మనం కలిసి అడుగు వేద్దాం' అని పిలుపునిచ్చారు. భారతదేశంపై, తమపై, అలాగే తమ భావ వ్యక్తీకరణ, ఆలోచనలు, దృక్పథాలపై దాడులు జరుగుతున్నాయని భావించే విద్యార్థి సంఘాలన్నీ వారి రాజకీయ అనుబంధాలతో సంబంధం లేకుండా ఈ మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. 'మీ అందరినీ రామ్‌లీలా మైదాన్‌లో చూడాలని ఎదురుచూస్తున్నానని తెలిపారు.ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్)లో జరిగిన అవకతవకల ఆరోపణలపై, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై ఇండీ కూటమి శుక్రవారం రాజాజీ మార్గ్‌లోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ లఖర్గే నివాసంలో 'ప్రజా అభిశంసన' ప్రక్రియను చేపట్ట నుంది. సీఈసీపై ఇండీ కూటమి చేపట్టే ఈ ప్రక్రియకు మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షత వహిస్తారు. అనంతరం 'ఓటు దొంగతనం'కు వ్యతిరేకంగా జరిగే 'చలో ఢిల్లీ మార్చ్'పై చర్చించనున్నారు.రాహుల్ గాంధీ తన 'ఎక్స్' ఖాతాలో చేసిన పోస్ట్‌ను ట్యాగ్ చేస్తూ, కాంగ్రెస్ మీడియా, ప్రచార విభాగం అధిపతి పవన్ ఖేరా మాట్లాడారు. రైళ్లు అందించడానికి నిరాకరించినా లేదా ఢిల్లీ వ్యాపా రులను రాజకీయ సాధనంగా ఉపయోగించుకున్నా, నవంబర్ 1న 'చలో ఢిల్లీ, రామ్‌లీలా మైదాన్' మార్చ్‌ను అడ్డుకో వడానికి బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు సఫలం కావని తెలిపారు. ఈ మార్చ్ యథావిధిగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.



జల్సా జంక్షన్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం

ఆగం పాండు ముదిరాజ్ చేతుల మీదుగా బాచుపల్లిలో ఘనంగా ప్రారంభం

బాచుపల్లి , అక్టోబర్ 29 ప్రజా తీర్పు

బాచుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన జల్సా జంక్షన్ హోటల్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆగం పాండు ముదిరాజ్ తన చేతుల మీదుగా హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వినియోగదారులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సేవలు అందించి వ్యాపారంలో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. నూతనంగా వ్యాపార రంగంలో అడుగుపెట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోటల్ యాజమాన్యం, స్థానిక ప్రముఖులు, ఆహ్వానితులు పాల్గొన్నారు.



శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి పాదుకా పూజలో పద్మా దేవేందర్‌రెడ్డి ..

మెదక్, అక్టోబర్ 29,(ప్రజా తీర్పు ప్రతినిధి):

మెదక్ పట్టణంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టి జగపతి నివాసంలో గురువారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి పాదుకా పూజ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్‌రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా గురువుల ఆశీస్సులు, ఆధ్యాత్మిక విలువల ప్రాముఖ్యతను కొనియాడారు. స్వామివారు ప్రతి ఒక్కరిలో దైవత్వాన్ని గుర్తించాలని, తల్లిదండ్రులకు సేవ చేస్తూ, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని సందేశమిచ్చారు.

బి.సి.ఎ . కులాల హక్కులను హరించే కుట్రలను తిప్పి కొడుదాం.

- మహేంద్ర (మేదరి) సంఘం జిల్లా వరంగల్ ఉపాధ్యక్షుడు శేర్ల శ్రీనివాస్.

నర్సంపేట అక్టోబర్ 29 ప్రజా తీర్పు ప్రతినిధి



బి.సి.ఎ.లో ఉన్న 57 కులాల హక్కులకు నష్టం జరిగే విధంగా బి.డి లోని అధిక జనాభా కలిగిన ఇతర కులాన్ని బి.సి.ఎ.లో కలిపే విధంగా ముఖ్యమంత్రి మొన్న మాట్లాడిన తీరును తీవ్రంగా మేము ఖండిస్తూ మొత్తం బి.సి.లో ఉన్న కులాల లో చిచ్చుపెట్టించి వారి ఐక్యత కు భంగం వాటిల్లే విధంగా ఉన్నాయి. తద్వారా అగ్రకులాలు లబ్ధి పొందేందుకు ఆస్కారం ఉందని మేము భావిస్తున్నాం కాబట్టి ఓట్ల రాజకీయాల కోసం బి.సి.ఎ. కులాల పొట్ట కొట్టె ఆలోచనను విరమించుకోవాలని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన కోరారు. లేదంటే బి.సి.ఎ.లలోని కులాలను సంఘటిత పరచి మీ ఆలోచన ను విరమించే వరకు,మరియు మా హక్కుల పరిరక్షణ కోసం ఎంతవరకైనా ఉద్యమిస్తామనీ ఆయన హెచ్చరించారు.

రోడ్డు ప్రమాద బాధితులు పీఎం రహత్ పథకాన్ని వినియోగించుకోవాలి

- జిల్లాలోని ఏడు ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు.

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజాతీర్పు సిరిసిల్ల) అక్టోబర్ 29



రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య చికిత్స అందించి, వారి ప్రాణాలను కాపాడే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహత్ పథకంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. జిల్లా పరిధిలో మొత్తం 07 ఆసుపత్రుల్లో ఈ పథకం కింద వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అర్హత నిబంధనలకు అనుగుణంగా రూ. 1.5 లక్షల వరకు గరిష్ఠంగా ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు వీలైనంత త్వరగా వైద్య సహాయం అందించడం అత్యంత కీలకమని ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి, అత్యవసర వైద్య చికిత్స అందేలా సహకరించాలని ప్రజలకు సూచించారు. ప్రమాద బాధితులకు సకాలంలో చికిత్స అందించడం ద్వారా ప్రాణాపాయ పరిస్థితులను నివారించవచ్చని తెలిపారు.రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని, ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం చేయవద్దని అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు.

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- 58, 66వ డివిజన్లలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీలు
- రోడ్లపై చెత్త వేస్తే రూ.1,000 జరిమానా విధించాలని ఆదేశం

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 29



కరీంనగర్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులకు, పారిశుధ్య సిబ్బందికి సూచించారు. గురువారం తెల్లవారుజామున నగరంలోని 58వ, 66వ డివిజన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుధ్య పనులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు. 66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్‌తో కలిసి టవర్ సర్కిల్ పరిసర ప్రాంతాల్లో మేయర్ స్వయంగా కాలినడకన పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణలో సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్లపై చెత్త వేస్తే రూ. 1,000 జరిమానా

రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి రూ. 1,000 జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. నగర పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా పారిశుధ్య నియమాలను పాటించి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. అనంతరం పారిశుధ్య కార్మికుల బయోమెట్రిక్ హాజరు, జీపీవీ పాయింట్లను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ నగరంలో పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ స్వామి, జవాన్లు నర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అనాథ వృద్ధాశ్రమానికి గూడూరి లక్ష్మీ గజేందర్ దంపతుల చేయూత...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 29.

సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి అనాథ వృద్ధులకు సహాయం అందించడం అభినందనీయమని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమ ప్రతినిధులు కొనియాడారు.జాబితాపూర్ గ్రామానికి చెందిన, ప్రస్తుతం జగిత్యాల గోవిందపల్లిలోని బృందావన్ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న గూడూరి లక్ష్మీ గజేందర్ దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. జగిత్యాల రాజేశుని గుట్టలోని శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలో నివాసముంటున్న ముగ్గురు మహిళలకు, ఐదుగురు పురుషులకు శీతాకాలం సందర్భంగా చలి దుస్తులు (స్వెట్టర్లు/అంగీలు) అవసరమని తెలుసుకొని, ఈరోజు స్వయంగా ఆశ్రమానికి వచ్చి వాటిని అందజేశారు. అంతేకాకుండా, ఈరోజు ఆశ్రమవాసులందరికీ మధ్యాహ్న భోజనాన్ని సమకూర్చారు. విశేష సందర్భాలను ఆశ్రమంలో జరుపుకోవాలి: ఆశ్రమ అధ్యక్షుడు ఈ సందర్భంగా ఆశ్రమ అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ మాట్లాడుతూ – “సమాజంలో ఇంకా ఎవరైనా అనాథ వృద్ధులు ఉంటే తమ ఆశ్రమంలో చేర్చుకుంటాం. ప్రజలు తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు లేదా పెద్దల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఈ ఆశ్రమ వృద్ధుల సమక్షంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ సందర్భంగా వారికి భోజన సదుపాయం కల్పించి, మన ఇంట్లోని పెద్దల సమక్షంలోనే ఆ వేడుకలను జరుపుకున్నట్లుగా భావించవచ్చు.” ఈ సేవా కార్యక్రమంలో ఆశ్రమ ప్రధాన కార్యదర్శి రంగు రాజయ్య, మేనేజర్ మోటూరి నాగలింగం తదితరులు పాల్గొన్నారు.



డోర్ సెల్ఫ్ లాక్ ఇంట్లో చిక్కుకున్న 18 నెలల బాలుడు

(జక్కుల శ్రీకాంత్ ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 29

నగరంలోని కోతిరాంపూర్ గణేశ్‌నగర్‌లో డోర్ సెల్ఫ్ లాక్ కావడంతో ఇంట్లో చిక్కుకుపోయిన 18 నెలల చిన్నారిని కరీంనగర్ అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. చిన్నబాబు ఇంట్లో ఉండగా తలుపు దానంతట అదే లాక్ కావడంతో లోపలే చిక్కుకుపోయాడు.సమాచారం అందుకున్న కరీంనగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, తగిన చర్యలు చేపట్టి చిన్నారిని క్షేమంగా రక్షించారు. సకాలంలో స్పందించి చిన్నారిని కాపాడటంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సహాయక చర్యల్లో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. నరేష్ కుమార్, ఎల్ఎఫ్ఎఫ్ యాదగిరి, ఫైర్ ఫైటర్ టెక్నికల్ పి. శ్రీనివాస్, ఫైర్ ఫైటర్లు ఎం. రాజ్‌కుమార్, సీహెచ్. కిషోర్, కె. ప్రసాద్ పాల్గొన్నారు.



పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి పోటీల్లో బుధరావుపేట ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట రూరల్, ఖానాపూర్, అక్టోబర్ 29, ప్రజా తీర్పు ప్రతినిధి:

వరంగల్ జిల్లా స్థాయి పీఎం శ్రీ పాఠశాలల పోటీల్లో ఖానాపూర్ మండలం బుధరావుపేట తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు పలు బహుమతులు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమానికి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భద్రయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేత విద్యార్థులకు సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక, సృజనాత్మక రంగాల్లోనూ తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. జిల్లా స్థాయి పోటీల్లో డ్రాయింగ్‌లో తేజస్విని ప్రథమ స్థానం, సంగీతంలో లోకేష్ ద్వితీయ స్థానం, స్పెల్ బీ పోటీలో మనోజ్ ద్వితీయ స్థానం సాధించారు. అలాగే నృత్య ప్రదర్శనలో విద్యార్థులు తృతీయ స్థానం పొందగా, మాక్ పార్లమెంట్‌లో ఉత్తమ భాగస్వామ్య పురస్కారాలను అందుకున్నారు. విద్యార్థుల విజయాల పట్ల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కాసుల రవికుమార్ హర్షం వ్యక్తం చేస్తూ, విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



యువజన కాంగ్రెస్ అధ్యక్షుడితో పవన్ కుమార్ భేటీ

సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 29 ప్రజా తీర్పు

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డిని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, నంగునూరు ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. యువజన కాంగ్రెస్ నాయకులకు పదవులు, బాధ్యతలు దక్కడం సంతోషకరమని శివచరణ్ రెడ్డి అన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని పిలుపునిచ్చారు. నంగునూరు మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పవన్ కుమార్ తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. యువతను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ పిడిశెట్టి ప్రభాకర్. సిర్రం భాను తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

సిపిఎం డిమాండ్

నర్సంపేట రూరల్, ఖానాపూర్, అక్టోబర్ 29, ప్రజా తీర్పు ప్రతినిధి:

ఖానాపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఆ మండలంలో ఉన్నటువంటి రైతాంగాన్ని వ్యవసాయ కార్మికులను పేదలను భూమిలేని నిరుపేదలను అందరినీ ఆదుకొని కరువు బారి నుండి వారిని రక్షించాలని అందుకే ఖానాపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నాయకులు భూక్య సమ్మయ్యముంజాల సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు ఖానాపురం మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది ఖా నాపురం మండలం కరువు మండలంగా ఎందుకు ప్రకటించలేదని మండలంలో గిరిజనులు పేదలు భారీ సంఖ్యలో ఉంటారని వారు సాగు చేసే భూములకు సరైన నీటి వసతి కూడా లేక వేసిన పంటలు ఎండిపోయాయని చాలామంది రైతాంగం అసలు పంటలే వేయలేదని ఇలాంటి పరిస్థితుల్లో ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం దారుణమని వారన్నారు మండలంలోని వ్యవసాయ కార్మికులు భూమిలేని పేదలు కరువు వల్ల ఎలా వారి జీవనం గడుస్తుందని ప్రభుత్వం అనుకుంటుందో అర్థం కావడం లేదని అలాగే భవన నిర్మాణ కార్మికులు ట్రాక్టర్ డ్రైవర్లు ఇతర వర్గాల ప్రజానీకం ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి పట్టణ ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గమనించాల్సిన అవసరం లేదా కానాపురం మండలానికి సాగునీరు అందించడానికి ఎలాంటి ప్రాజెక్టులు ఉన్నాయో ప్రభుత్వం వెల్లడించాలని ఈ మండలానికి ఏ ఒక్క గ్రామానికి కూడా ఎస్సారెస్పీ కాలవలు లేవని ఒక్క పాకాల తప్ప ఇంకా ఏ ప్రాజెక్టులు ఉన్నాయో దాని కింద ఆధారపడే రైతులు కొంతమందికే ప్రయోజనం చేపడుతుందని మండలంలోని మెజార్టీ ప్రజానీకం నీటి సౌకర్యం లేక అల్లాడిపోతున్నారని దీన్ని ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఆ పాకాల నీటిని కూడా నర్సంపేటకు మహబూబాబాద్ కు సాగునీటి అవసరాల కోసమే ఉపయోగిస్తున్నారు తప్ప రైతుల రైతుల శ్రేయస్సు కోసం కాదని అందుకే కానాపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి అత్యధికంగా పేదలు నిరుపేద వ్యవసాయ కూలీలు రైతులు ఇబ్బంది పడుతున్న సమయంలో ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రజలందరిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు మండల కమిటీ నాయకులు ముంజలరమేష్ గొట్టం కుమార్ కొత్తపల్లి రాజేందర్ గాదరి మల్లయ్య మన్నారు సుధాకర్ ఎల్జి శ్రీను పిండి ఉమేష్ మొద్దు సాంబయ్య ఎలేందర్ రావుకోల రవి స్టాలిన్ శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు



డంపింగ్ యార్డు దుస్థితికి గత పాలకులే కారణం

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్‌రావు
- బండి సంజయ్ నాయకత్వంలో శాశ్వత పరిష్కారం
- రూ.18 కోట్లతో బయోమైనింగ్
- రూ.80 కోట్లతో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్



(జక్కుల శ్రీకాంత్ ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 29

నగరంలోని డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు స్పష్టం చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ నాయకత్వంలో బీజేపీ పాలకవర్గం ఈ దిశగా చర్యలు చేపడుతోందని తెలిపారు. డంపింగ్ యార్డు సమస్యకు గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకవర్గాలే బాధ్యత వహించాలని విమర్శించారు.కరీంనగర్ నగరపాలక సంస్థలోనూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోనూ బీజేపీ గతంలో అధికారంలో లేదని సునీల్‌రావు పేర్కొన్నారు. డంపింగ్ యార్డును ఏర్పాటు చేసినప్పుడు అధికారంలో ఉన్న పార్టీలే నేడు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి అధికారంలో ఉన్న పార్టీలు సమస్య పరిష్కారానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

రూ.18 కోట్లతో బయోమైనింగ్

డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు స్వచ్ఛ భారత్ నిధుల నుంచి రూ.18 కోట్లతో బయోమైనింగ్ చేపట్టనున్నట్లు సునీల్‌రావు వెల్లడించారు. ఈ పనులకు గత నెల 26న టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, మరో పది రోజుల్లో వర్క్ ఆర్డర్ జారీ చేసే అవకాశం ఉందని తెలిపారు. తొమ్మిది నెలల నుంచి ఏడాది వ్యవధిలో యార్డులోని పాత చెత్తను పూర్తిగా తొలగించేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.

రూ.80 కోట్లతో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్

పాత చెత్త తొలగింపుతోపాటు భవిష్యత్తులో మళ్లీ డంపింగ్ యార్డు సమస్య తలెత్తకుండా రూ.80 కోట్లతో అధునాతన ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నగరంలో రోజూ సేకరించే చెత్తను అక్కడికక్కడే శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. తద్వారా ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

ప్రతిపక్షాలకు మాట్లాడే హక్కు లేదు

డంపింగ్ యార్డు సమస్యపై ప్రస్తుతం ఆందోళనలు, ధర్నాలు చేస్తామని చెబుతున్న ప్రతిపక్షాలు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశాయో సమాధానం చెప్పాలని సునీల్‌రావు అన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా ఇప్పుడు ఆందోళనలకు దిగడం సమంజసం కాదని విమర్శించారు. బీజేపీ పాలకవర్గం ఏర్పడిన కొద్ది నెలల్లోనే దాదాపు రూ.100 కోట్లతో బయోమైనింగ్, వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ ఏర్పాటుకు కార్యాచరణ చేపట్టిందని తెలిపారు.బండి సంజయ్‌కుమార్ నాయకత్వంలో డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. నగర ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు వంగల పవన్, కొంపెల్లి రామణ్, బండారి వేణు, బండ రమణారెడ్డి, గాజ శివరాం, మేకల వెంకటేష్, కేఏపీపీ చంద్ర, మాసం గణేష్, సోమిడి వేణు, పొన్నం మొండయ్య గౌడ్, గొట్టెముక్కల వెంకటరమణ, కో-ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, చిగురు రవి, బీజేపీ నాయకులు కటకం లోకేష్‌కుమార్, బండి ప్రశాంత్, సత్తిరెడ్డి, వెంకటరెడ్డి, పండుగ నాగరాజు, అబ్దుల్ హమీద్, కుంభం అనిల్, అమీర్, అజ్జు, ఖాజా, ఫరూక్, మోతె శ్రీనివాస్ పాల్గొన్నారు.



గుజరాత్ లో జరిగే రాష్ట్రీయ ఏక్తా దివస్ ఉత్సవ్ కు కరీంనగర్ బృందం

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు

బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 29)

అక్టోబర్ 31న గుజరాత్ రాష్ట్రంలోని కెవాడియా (ఎక్తానగర్) లో జరిగే రాష్ట్రీయ ఏక్తా దివస్ ఉత్సవ్ కు వెళ్లేందుకు కరీంనగర్ జిల్లా యంత్రాంగం విశిష్ట రంగాలకు చెందిన ప్రముఖులను ఎంపిక చేసింది. ఇందులో పెండ్యాల కేశవరెడ్డి, అన్నవరం దేవేందర్ ఏ కిరణ్ కుమార్ సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గోగుల ప్రసాద్ అకెనపల్లి నాగరాజు చీటీ అజిత్ కుమార్ కాకులమారి ప్రసూన్ రావు (విజయ్) కొండపల్లి ప్రభాకర్ రెడ్డి లు ఉన్నారు. వీరంతా గురువారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి అడిషనల్ డిసిపి పి వెంకట రమణ ఆధ్వర్యంలో ప్రయాణమయ్యారు. శుక్రవారం ఉదయం గుజరాత్ లోని ఏక్తా నగర్ కు చేరి శనివారం రోజు భారత ప్రధాని నరేంద్ర మోది ముఖ్య అతిథిగా హాజరయ్యే ఉత్సవంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటారు. అక్టోబర్ 31 న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి విశిష్ట రంగాల్లోని వ్యక్తులను గుజరాత్ కు ఆహ్వానించారు.



ఆంజనేయ నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్పల్లి, అక్టోబర్ 29(ప్రజాతీర్పు)

ఖైతలాపూర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆంజనేయ నగర్ కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు, కాలనీ వాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలతో సమావేశమై కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించినందుకు సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు రాజేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. కాలనీవాసులు వివరించిన సమస్యలపై రాజేశ్వరరావు సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూడకుండా, తన వంతు సహకారాన్ని అందిస్తూ ఆంజనేయ నగర్ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ కాలనీల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఈ సందర్భంగా రాజేశ్వరరావు స్పష్టం చేశారు.



కరాటేలో సత్తా చూపిన గీతాంజలి విద్యార్థి

నర్సంపేట అక్టోబర్ 29 ప్రజా తీర్పు ప్రతినిధి

విద్యాలయం అంటే అన్ని కలలకు ఖానాచి విద్యార్థుల అభిరుచిని గమనించి అందులో వారి ప్రతిభా పాటవాలను బహిర్గత పరచడమే అని ఎల్లప్పుడూ నిరూపిస్తూనే ఉంటుంది గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్. ఈరోజు 29-10-2026 గురువారం ఎస్.జి.ఎఫ్.ఐ సంస్థ వారు నర్సంపేటలో నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే ఛాంపియన్ పోటీలలో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి గుగులోతు జశ్వంత్ (ఐదవ తరగతి) అండర్ 14 ఇయర్స్ 25 కిలోల విభాగంలో పాల్గొని జిల్లా ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నాడు. అంతేకాకుండా రేపు 30-10-2026 శుక్రవారం జగిత్యాలలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనబోతున్నాడు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ప్రిన్సిపల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ చదువు ఎల్లప్పుడూ మన వెంట నడిచే నేస్తం అని అది అన్నివేళలా మన తోడు ఉండి రక్షిస్తుందని అలాగే ఆత్మ రక్షణ కళ కరాటే వంటివి మనకు మానసిక ధృడత్వంతో పాటు శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని ప్రత్యర్థి విసిరే పంచులను ఏ విధంగా సమర్థవంతంగా అర్థం చేసుకొని ప్రతిస్పందిస్తారో, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు ప్రతి విద్యార్థి ముందు ఉండాలని దానికి మంచిగా చదువుకోవడంతోపాటు,కరాటే లాంటి ఆత్మ రక్షణ కళలు మరియు ఆటలను సమర్థవంతంగా ఆడినప్పుడే జిల్లా, రాష్ట్ర,దేశ స్థాయిలో ఆడుటకు ఇలాంటి అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. పథకం సాధించిన విద్యార్థిని పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయ బృందం రేపు జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మొదటి స్థాయిలో నిలవాలని దానికి నీకు తల్లిదండ్రుల,గురువుల ఆశీస్సులతో పాటు సంకల్ప బలం కూడా తోడుండాలని రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థిని ఆశీర్వదించి పంపారు.



ఎస్ఆర్ఆర్ అటానమస్ కళాశాల గెస్ట్ లెక్చరర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా ముద్దసాని మహేందర్.. ప్రధాన కార్యదర్శిగా కృష్ణవేణి

(జక్కుల శ్రీకాంత్ ప్రజాతీర్పు ప్రతినిధి) అక్టోబర్ 29

కరీంనగర్: కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటానమస్ కళాశాల డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు సమావేశమై నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. గెస్ట్ అధ్యాపకుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన, వృత్తిపరమైన అభివృద్ధి కోసం ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ముద్దసాని మహేందర్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణవేణి, ఉపాధ్యక్షులుగా ఏ. మల్లేశం, కోశాధికారిగా పి. చైతన్య ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా పోకల నాగయ్య, బుంగ తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా బి. రాజు, ఇ. సమత, రిప్లిక, భోజన్న ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ముద్దసాని మహేందర్ మాట్లాడుతూ.. డిగ్రీ గెస్ట్ అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. అధ్యాపకుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. గెస్ట్ అధ్యాపకుల ఐక్యతను బలోపేతం చేస్తూ, వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని వెల్లడించారు.ఎస్ఆర్ఆర్ కళాశాల గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్‌కు నూతన కార్యవర్గం ఎన్నిక కావడం పట్ల ఉన్నత విద్యాశాఖ జేఏసీ అధ్యక్షుడు కడారి సురేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గం గెస్ట్ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేసి, అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

నేడు సీఈసీపై 'ప్రజా అభిశంసన'

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌పై ఈనెల 30న ఇండియా కూటమి నిర్వహించబోయే 'ప్రజా అభిశంసన' కార్యక్రమానికి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షత వహించనున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తీర్మానం ఆమోదించడానికి ముందు ముగింపు ప్రసంగం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. దేశంలో జరిగే ఓటు చోరీ అరాచకాన్ని ప్రజలకు వివరించేందుకు చేపట్టిన ఈ ప్రజా అభిశంసన కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలనే దానిపై నేతలు ఖర్గే నివాసంలో సమావేశమై ఒక కార్యాచరణను రూపొందించారు.



లక్ష రూపాయలు పలికిన కోలాగారం, కాటా రుసుం

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) అక్టోబర్ 29

టేకులపల్లి గ్రామపంచాయితీలో కొలాగారం, కటారుసుము వేలం పాట సర్పంచ్ బోడ బాలు అధ్యక్షతన విజయవంతంగా జరిగింది.ఈ వేలం పాటలో బోడ హిమసాయి ?1,00,000 (ఒక లక్ష రూపాయలు) పాడుకుని, కటారుసుమును కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బోడ బాలు -- సర్పంచ్ (సభాధ్యక్షులు),పంచాయతీ కార్యదర్శి శోభన్,బోడ హిమసాయి -- వేలం పాట విజేత (?1,00,000), వసంత -- ఉప సర్పంచ్ / వార్డు సభ్యులు మూడ్ గణేష్ --6వార్డు సభ్యులు,ధరవత్ కొక్య --8వార్డు సభ్యులు,జాటోత్ కిరణ్ -- 4వార్డు సభ్యులు,బానోత్ రామకృష్ణ - 3వార్డు,భూక్య ఉష -- 7వార్డు సభ్యురాలు గ్రామపంచాయితీ ప్రతినిధులతో పాటు స్థానిక పాటదారులు, గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మోహన్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- సీపీఎం సీనియర్ నాయకుడి సేవలు చిరస్మరణీయం: జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

(ఇమ్రాన్ జోహ్రి, ప్రజాతీర్పు, కరీంనగర్) అక్టోబర్ 29

పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన సీపీఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఎడవెల్లి మోహన్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు, ముఖ్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)కు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. కార్మికుల హక్కుల సాధనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గురువారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ముకుంద్‌లాల్ మిశ్రా భవన్‌లో కామ్రేడ్ కోనేటి నాగమణి అధ్యక్షతన నిర్వహించిన ఎడవెల్లి మోహన్ రెడ్డి సంస్మరణ సభలో మిల్కూరి వాసుదేవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీకి, కార్మిక ఉద్యమానికి, వివిధ ప్రజా సంఘాలకు ఆయన అందించిన సేవలను నాయకులు స్మరించుకున్నారు.

కార్మిక హక్కుల సాధనలో కీలక పాత్ర

ఈ సందర్భంగా మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే మోహన్ రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించేవారని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు విశేషంగా కృషి చేశారని, జిల్లాలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ స్థాపనలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటాలే మార్గమని నమ్మి పనిచేశారని పేర్కొన్నారు. మూడు దశాబ్దాలకు పైగా ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలకంగా పాల్గొనడం ఆయన నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, ప్రజా సమస్యలపై జరిగే పోరాటాలకు అండగా నిలిచారని తెలిపారు. పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేయడంతో పాటు వివిధ ప్రజా సంఘాలకు సహకారం అందించారని వివరించారు.



ప్రజా సంక్షేమమే ఆయన జీవితాశయం

వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం మోహన్ రెడ్డి జీవితంలో ప్రధాన లక్షణమని వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. పార్టీ పట్ల అంకితభావం, కార్మికుల పట్ల బాధ్యత, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి ఆయనను ప్రత్యేకమైన నాయకుడిగా నిలిపాయని అన్నారు. మోహన్ రెడ్డి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొంటూ, కార్మికుల హక్కుల పరిరక్షణకు, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుతూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మోహన్ రెడ్డి సేవలు, ఆశయాలు పార్టీ శ్రేణులకు, కార్మిక వర్గానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ఈ సంస్మరణ సభలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, జి. బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, జి. రాజేశం, డి. నరేష్ పటేల్, నాయకులు కే. అరవింద్, పుల్లెల మల్లయ్య, ఎంకే తాజుద్దీన్, తిరుమలయ్య, శ్రీనివాస్, శివకుమార్, అరవింద్, రాజ్ కుమార్, అశోక్, ప్రకాష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నాగేపల్లి గ్రామపంచాయతీ పక్కనే బెల్టు షాపు దందా

గ్రామ ప్రజలతో పాటు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డిమాండ్

మంథని, అక్టోబర్ 29 (ప్రజాతీర్పు)



మంథని మండలం నాగేపల్లి గ్రామపంచాయతీ పక్కనే కిరాణా షాపు ముసుగులో ఇంట్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రాయల్ స్టాగ్ మద్యం క్వార్టర్‌పై ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ చిల్లర ధర రూ.220 ఉండగా, ఇక్కడ రూ.250కు విక్రయిస్తున్నారని తెలిపారు. అధిక ధరలపై ప్రశ్నిస్తే షాపు నిర్వాహకులు దురుసుగా మాట్లాడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పక్కనే, నివాస ప్రాంతంలో పట్టపగలే మద్యం విక్రయాలు సాగుతుండటంతో మహిళలు, సమీపంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా మద్యం నిల్వ ఉంచి విక్రయించడం, నిర్ణీత గరిష్ఠ చిల్లర ధర కంటే అధికంగా వసూలు చేయడంపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, సదరు కిరాణా షాపుపై తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులతో పాటు డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు.



గొల్లపల్లిలో విద్యార్థులకు షూ పంపిణీ

ఎల్లారెడ్డిపేట , ప్రజాతీర్పు ఆక్టోబర్ 29 :

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని రెండు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందించిన షూస్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ పాల్గొని విద్యార్థులకు షూస్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, మెనూ ప్రకారం రుచికరమైన భోజనాలు అందిస్తుందని విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం సర్కార్బడులను బలోపేతం చేస్తూ సకల వసతులు కనిపిస్తున్నందున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో వారి పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలన్నారు.



టేకులపల్లి ప్రాజెక్టులో అంగన్‌వాడీ టీచర్ల సమావేశం

- బాలలు, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి – సి. డి .పి ఓ .ఏం సరోజిని

(పానకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) అక్టోబర్ 29

ఐసిడిఎస్ టేకులపల్లి ప్రాజెక్టు పరిధిలోని మూడు.మండలాలఅంగన్ వాడీ టీచర్లతో ప్రాజెక్టు స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బాలలు, మహిళల సంక్షేమం, తీవ్ర పోషకాహార లోపం, మధ్యస్థ పోషకాహార లోపం గుర్తింపు, పోషణ్ ట్రాకర్‌లో ఆన్‌లైన్ నమోదు, ఆరు నెలల నుంచి మూడు ఏళ్ల పిల్లలకు, ప్రీ స్కూల్, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు అందించే అనుబంధ పోషకాహారం, నిల్వ సరఫరా తదితర అంశాలపై వివరంగా చర్చించారు.జిల్లా సంక్షేమ అధికారి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పిల్లలు, మహిళల ఆరోగ్యం, పోషణ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ టేకులపల్లి ప్రాజెక్టును ముందంజలో నిలపాలని సూచించారు. శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి ఎం. సరోజిని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పర్యవేక్షకులు నిర్మల, విజయ, లక్ష్మి, అన్నపూర్ణ, ఖలీదా, స్వరాజ్యం, హిమబిందు, వాసవి తదితరులు, మూడు మండలాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



యూనిసెఫ్ ప్రతినిధులతో జిల్లా యంత్రాంగం ఒప్పందం

క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 29

సూర్యాపేట జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ముందడుగు వేస్తున్నది. పిల్లల హక్కుల పరిరక్షణ, వారి స్వేచ్ఛ, అభిరుచులు, ఆలోచనా విధానంపై అవగాహన కల్పించేందుకు యూనిసెఫ్‌తో జిల్లా యంత్రాంగం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డు అధికారులు, విద్యాశాఖ క్లస్టర్, గ్రామస్థాయి రిసోర్స్ పర్సన్లు, అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పిల్లల హక్కులు, మానసిక వికాసం, వారి ఆలోచనా సరళి, సమస్యలను గుర్తించడం, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి అధికారి పిల్లల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాలలు తమ హక్కులను, స్వేచ్ఛను పూర్తిస్థాయిలో అనుభవించేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పిల్లల్లోని నైపుణ్యాలు, అభిరుచులను గుర్తించి, వారు స్వచ్ఛందంగా తమ ప్రతిభను ప్రదర్శించేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ శిక్షణ సూర్యాపేటను ఆదర్శ బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి ఫిలిప్స్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా రెవెన్యూ అధికారి రాంబాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, ట్రైని డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనుష జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి. రవికుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉపేంద్ర, వివిధ ప్రాజెక్టుల సీడీపీవోలు, సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

టపాసులను పూర్తిగా నిషేధించలేం : సుప్రీంకోర్టు



దీపావళి పండుగలో టపాసులను పూర్తిగా నిషేధించలేమని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. ప్రజలకు ఆనందం కలిగించే ఏ అంశాన్ని కూడా పూర్తిగా రూపుమాపలేమని.. కాకపోతే పండుగ సందర్భంగా వెలువడే కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపింది. టపాసుల వల్ల కలిగే కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఇప్పటికే అమల్లో ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించింది. దీంతో పాటు కాలుష్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విరాట్ కోహ్లీ లాంటి ప్రముఖులను వినియోగించుకోవాలని ఢిల్లీ ప్రభుత్వానికి సూచించింది. కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఢిల్లీ ప్రభుత్వం కోర్టుకు వెల్లడించింది.

డంపింగ్ యార్డ్ సమస్యకు విముక్తి

- మొదటి విడతగా 17 కోట్ల నిధులు మంజూరు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్ అక్టోబర్ 29)



కరీంనగర్ వాసులను దశాబ్ద కాలంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న డంపింగ్ యార్డ్ దుర్గంధం, కాలుష్య సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారదిశగా అడుగులు లభించింది. “డంపింగ్ యార్డ్‌కు ఇక బై.. బై..” అని చెప్పే రోజు రానే వచ్చింది. గతంలో కరీంనగర్ పర్యటన సందర్భంగా నగర ప్రజలకు ఇచ్చిన మాటను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నిలబెట్టుకున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నిరంతర కృషి, పట్టుదలతో ఈ సుదీర్ఘ సమస్యకు విముక్తి కోసం ముందడుగు డంపింగ్ యార్డ్‌లోని వ్యర్థాల తొలగింపు (బయో మైనింగ్), నగర పారిశుద్ధ్య ఆధునీకరణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం మొదటి విడతగా రూ. 17 కోట్ల నిధులను మంజూరు చేసింది.

మాట నిలబెట్టుకున్న ‘కమలం’ పార్టీ

కరీంనగర్ ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కరీంనగర్ పర్యటనకు వచ్చిన సందర్భంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సమస్య తీవ్రతను గ్రహించి, త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. చెప్పిన మాట ప్రకారమే స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ. 17 కోట్లు విడుదల చేయడంతో కరీంనగర్ ప్రజల నమ్మకాన్ని కమలం పార్టీ నిలబెట్టుకుందని స్థానికులు మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డంపింగ్ యార్డ్ కోసం కోతిరాంపూర్ చౌరస్తా లో ఘనంగా సంబరాలు

దశాబ్దాల నాటి తీవ్రమైన రోగాల బారి నుండి, దుర్గంధం నుండి ఉపశమనం లభించనుండడంతో బిజెపి కార్పొరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ సమీపంలో వివిధ వర్గాల ప్రజలు, స్థానికులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి కార్పొరేటర్ మాసం గణేష్ మాట్లాడుతూ కరీంనగర్ ప్రజల దశాబ్దాల కల నెరవేరబోతుందని నగరవాసులకు నరకం చూపించిన డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సహాయ పడిన కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, బండి సంజయ్ కుమార్ మేయర్ కోలగాని శ్రీనివాస్ నగరపాలక సంస్థ ప్రతినిధులకు, అధికారులకు , జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం స్వచ్ భారత్ మిషన్ కింద 17 కోట్ల నిధులు మంజూరు కావడం తో.బయో మైనింగ్ ప్రక్రియ శరవేగంగా పూర్తవుతుందని, రానున్న రోజుల్లో 80 కోట్ల నిధులతో డంపింగ్ యార్డ్ కు శాశ్వత విముక్తి లభించనుందని తెలిపారు. అతి త్వరలోనే కరీంనగర్ పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సుందర నగరంగా మారడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు ఏపీపీ చంద్ర తోట అనిల్ మ్యాకల వెంకటేష్ వివిధ డివిజన్ ప్రజలు ఆటోనగర్ ప్రజలు, ఆటో యూనియన్ నాయకులు బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 29.

జగిత్యాల పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన అక్టోబర్ నెల (2026) గురువారం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఆధునిక చెత్త నిర్వహణ -- పారిశుద్ధ్య అవగాహన

సాంకేతికతతో అవగాహన: ప్రాజెక్టర్ ద్వారా తడి-పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ నివారణ మరియు వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్‌పై కౌన్సిల్ సభ్యులకు అవగాహన కల్పించారు.

ఇంటర్మీడియట్ కలెక్షన్ పాయింట్: పొడి చెత్తను వేరు చేసి బేలర్ల ద్వారా కట్టలుగా మార్చేందుకు ఎమ్మెల్యే ధరూర్ క్యాంప్‌లో స్థలాన్ని కేటాయించారు. ప్రజా భాగస్వామ్యం: చెత్త సమస్య పరిష్కారానికి ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కౌన్సిలర్లు ప్రతి వార్డులో ప్రజలకు చైతన్యం కల్పించాలని సూచించారు.

99 రోజుల ప్రజాపాలనకు కేంద్ర గుర్తింపు.

ఎల్ఈడీ స్క్రీన్‌లు, చెత్త బుట్టల పంపిణీ ద్వారా పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమానికి కేంద్రస్థాయిలో గుర్తింపు లభించడంపై కౌన్సిల్ హర్షం వ్యక్తం చేసింది.

పట్టణాభివృద్ధి పనులకు ఆమోదం

మౌలిక సదుపాయాలు: రామాలయం, జడ్జి క్వార్టర్స్, బీపీవీపీ ప్రాంతాల్లో వాకింగ్ ట్రాక్‌లు, ఫెన్సింగ్ పనులు, మరియు మెడికల్ కాలేజీకి తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటుకు ఆమోదం.

ఇతర పనులు: ఎల్ఈడీ వీధి దీపాల నిర్వహణ, మంచినీటి సరఫరా వ్యవస్థ మరమ్మతులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, స్వచ్ఛ ఆటోల రీపేర్లకు ఆమోదం తెలిపారు.

మానవతా దృక్పథం -- వార్డు అధికారికి ఆర్థిక సాయం.

తీవ్ర అనారోగ్యంతో కోమాలో ఉన్న 2వ వార్డు అధికారి వైద్య చికిత్స కోసం కౌన్సిల్ సభ్యులందరూ తమ ఒక నెల గౌరవ వేతనాన్ని (ఆనర్ ప్రైజ్) అందించేందుకు ఏకగ్రీవంగా అంగీకరించారు. హాజరైన ప్రముఖులు: వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి జీనత్ పర్వీన్ మునీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ కె. సత్యప్రణవ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- అగ్నిమాపక, నిఘా వ్యవస్థలు పటిష్టంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (ప్రజాతీర్పు):



జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచడంతో పాటు అగ్నిమాపక, నిఘా వ్యవస్థలను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ పనితీరుపై నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు సహా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టి, వైద్య పరికరాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరై సమయపాలన పాటించాలని, ఆసుపత్రుల్లో ఎదురయ్యే సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని ఆసుపత్రులు, ఔషధ దుకాణాలు, రోగ నిర్ధారణ కేంద్రాలు నిబంధనలకు అనుగుణంగా పనిచేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. తరచూ తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోగ నిర్ధారణ పరీక్షల పేరుతో అధిక మొత్తాలు వసూలు చేసే కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. చిన్నారులకు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు అందించాలని, ప్రజలకు జన ఔషధి మందులపై అవగాహన కల్పించాలని తెలిపారు. టీబీ వ్యాధి నిర్మూలనకు సమన్వయంతో కృషి చేయాలని, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మెరుగైన వైద్య సలహాలు, నిరంతర పర్యవేక్షణ ద్వారా వ్యాధి వ్యాప్తిని నియంత్రించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సుందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, డీసీహెచ్ఎస్ కాశీనాథ్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

15 ఏండ్ల లోపు వారికి కోచింగ్ బంద్

కోచింగ్/ట్యుటోరియల్ సెంటర్లపై కర్ణాటక ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. 15 ఏండ్ల లోపు విద్యార్థులకు కోచింగ్ సెంటర్లలో ప్రవేశాన్ని నిషేధించడమే కాక, విద్యార్థులు చెల్లించాల్సిన మొత్తం ఫీజును కనీసం నాలుగు విడతలలో చెల్లించే వెసులుబాటును కల్పించింది. విద్యార్థి వైదొలగిన 10 రోజులలో నిర్వహించని తరగతులకు సంబంధించిన ఫీజును వాపసు ఇవ్వాలని తెలిపింది. ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదిత ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. కర్ణాటక ట్యుటోరియల్ సంస్థలు, కోచింగ్ సెంటర్ల (నమోదు, నియంత్రణ) నిబంధనలు 2026ను బుధవారం గెజిట్‌లో ప్రచురించింది. ఈ కొత్త ప్రతిపాదనల ప్రకారం ప్రతిరోజూ గరిష్ఠంగా 5 గంటలు మాత్రమే కోచింగ్ ఇవ్వాలి.

రైతు పండించినవరి ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి

- కొనుగోలుదారుల దోపిడీని అరికట్టాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 29



సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు ధాన్యం తీసుకొస్తున్న రైతులకు తక్షణమే కనీస మద్దతు ధర కల్పించి, కొనుగోలుదారుల దోపిడీని అరికట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి, పెట్టుబడులు పెట్టి పండించిన వరి ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొస్తే కనీస ధర కూడా దక్కని పరిస్థితి నెలకొనడం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గత వారం రోజులుగా సూర్యాపేట మార్కెట్‌కు వరి ధాన్యం వస్తున్నప్పటికీ, రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. క్వింటా ధాన్యానికి గతంలో రూ.3,500 వరకు ధర పలుకుతుండగా, గురువారం ఒక్కసారిగా రూ.2,000కే కొనుగోలు చేయడం రైతులను తీవ్ర నష్టాల్లోకి నెట్టడమేనన్నారు. ధర ఇంత భారీగా పడిపోవడానికి కొనుగోలుదారుల మధ్య కుమ్మక్కు, సిండికేట్ వ్యవహారాలే కారణమని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు, పురు గుమందులు, కూలీల ఖర్చులు, సాగునీటి వ్యయాలు రోజు రోజుకూ పెరుగుతున్నా, పండించిన పంటకు మాత్రం గిట్టుబాటు ధర దక్కడం లేదని నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి సాగు చేసిన రైతులు మార్కెట్‌కు ధాన్యం తీసుకొచ్చిన తర్వాత కొనుగోలుదారులు చెప్పిన ధరకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వాలు రైతుల ఆదాయాన్ని పెంచుతామని ప్రకటనలు చేయడమే తప్ప, క్షేత్రస్థాయిలో రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.రైతులకు కనీస మద్దతు ధర అందేలా చూడాల్సిన మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెట్ యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కొనుగోలుదారులు సిండికేట్‌గా ఏర్పడి ధరలను తగ్గిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన అధికారులు తమ బాధ్యతను విస్మరిస్తే ఎలా సహిస్తారని ప్రశ్నించారు.క్వింటా ధాన్యానికి రూ.3,500 వరకు ధర ఉన్న పరిస్థితి నుంచి ఒక్కసారిగా రూ.2,000కు తగ్గించి కొనుగోలు చేస్తున్న వ్యవహారంపై అధికారులు తక్షణమే స్పందించాలని నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ధరల తగ్గింపునకు కారణాలను విచారించి, సిండికేట్‌గావ్యవహరిస్తున్నట్లు తేలిన కొనుగోలుదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారి లైసెన్సులను రద్దు చేయాలని కోరారు. మార్కెట్‌లో పారదర్శకమైన కొనుగోలు విధానాన్ని అమలు చేసి, రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సూర్యాపేటవ్యవసాయ మార్కెట్ లో దోపిడి కొన్ని సంవత్సరాలుగా యతీర్చగా కొనసాగుతుందన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని తక్షణమే కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, ధరల పతనంపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి కొనుగోళ్లను క్రమబద్ధీకరించకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతుల శ్రమను, చెమటను కొనుగోలుదారులు దోచుకుంటుంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు.

తాండూరును కరువు మండలంగా ప్రకటించాలి

- తెలంగాణకు కేంద్రం రూ.50 వేల కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలి
- వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు.. ఆహార పంటలకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్



(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 29

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.50 వేల కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం రాష్ట్ర బృందంతో కలిసి తాండూర్ మండలంలో ఎల్‌నినో ప్రభావంతో దెబ్బతిన్న పత్తి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో 11 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ తాండూర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం సరికాదన్నారు. తాండూర్ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరారు. వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.50 వేలు, ఆహార పంటలకు ఎకరాకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితుల కారణంగా వ్యవసాయ కూలీలకు పనులు దొరకడం లేదని, ఉపాధి హామీ పథకం కింద ఏడాదికి 200 రోజుల పని కల్పించి రోజుకు రూ.800 కూలి చెల్లించాలని కోరారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

నిత్యావసర ధరలను నియంత్రించాలి

కరువు పరిస్థితుల నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జాన్ వెస్లీ అన్నారు. బియ్యం ధర కిలోకు రూ.90 వరకు చేరిందని పేర్కొంటూ నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల సరుకులను సబ్సిడీపై అందించాలని కోరారు.కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాలను కలుపుకుని చర్యలు చేపట్టాలని అన్నారు. కరువు ప్రభావిత ప్రాంతాలకు కేంద్రం తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సీపీఎం రాష్ట్ర బృందానికి ఘన సన్మానం

సీపీఎం రాష్ట్ర బృందం పర్యటన అనంతరం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీలో సీపీఎం తాండూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీతో పాటు బృంద సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. అబ్బాస్, భూపాల్, ఎం.వి. రమణ, ఆశన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నగేష్, జిల్లా కార్యదర్శి బోడంకి చందు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోమాస ప్రకాష్, గుమాస అశోక్, తాండూర్ మండల కార్యదర్శి దాగం రాజారాం, జిల్లా కమిటీ సభ్యులు సాంబార్ వెంకటస్వామి, దాగం శ్రీకాంత్, నాయకులు పాయిరాల రాములు, దుర్గం నాన్నయ్య, బొల్లం రాజేశం, కొమ్మ రాజయ్యతో పాటు రైతులు, కౌలుదారులు పాల్గొన్నారు.



పోలీస్ ఫ్లాగ్ డే వీక్ సందర్భంగా గూడూరులో సైకిల్ ర్యాలీ నిర్వహణ

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

పోలీస్ ఫ్లాగ్ డే వీక్‌ను పురస్కరించుకొని గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. పోలీసుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరుల సేవలను ప్రజలకు తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. దేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ, నేరాల నియంత్రణ మరియు ప్రజలకు నిరంతర సేవలు అందించడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఈ సైకిల్ ర్యాలీ ద్వారా పోలీసుల సేవలు, బాధ్యతలు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, పోలీసు శాఖకు ప్రజల సహకారం, మద్దతు మరింత పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తోందని, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన మరియు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు, సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, సమాజంలో శాంతి, భద్రతలను కాపాడేందుకు పోలీసులకు సహకరించాలని సూచించారు.పోలీస్ ఫ్లాగ్ డే వీక్ సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు పోలీసుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, పోలీసు-ప్రజల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడానికి దోహదపడతాయని తెలిపారు.



సిద్ధిపేట జిల్లాలో ఆర్థిక సమ్మిళితత్వం మరియు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం

సిద్ధిపేట జిల్లా అక్టోబర్ 29 ప్రజా తీర్పు

సిద్ధిపేట జిల్లాలో ఆర్థిక సమ్మిళితత్వం మరియు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంపొందించేందుకు ఈ రోజు సిద్ధిపేటలోని ఐటీ టవర్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని 55 గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వివిధ బ్యాంకుల ప్రాంతీయ అధిపతులు మరియు బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం.జి. సుప్రభాత్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు శ్రీ యశ్వంత్ సాయి శ్రీ కిరణ్ , సిద్ధిపేట లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ బి. హరిబాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా. ఆర్ బి ఐ మేనేజర్ శ్రీ ఎం.జి. సుప్రభాత్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాత్ర, విధులు, బ్యాంకింగ్ రంగ నియంత్రణలు, బ్యాంకింగ్ సేవలపై ప్రజలకు ఉండాల్సిన అవగాహన, వినియోగదారుల హక్కులు మరియు సురక్షితమైన బ్యాంకింగ్ విధానాల గురించి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు బ్యాంకింగ్ సేవలు సమర్థవంతంగా అందించడంలో గ్రామ పంచాయతీ ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ బి. హరిబాబు లీడ్ బ్యాంక్ పథకం యొక్క లక్ష్యాలు, జిల్లాలో బ్యాంకుల సమన్వయంతో చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, ఆర్థిక సమ్మిళితత్వం, అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాలు, బీమా, పెన్షన్ పథకాలు మరియు రుణ సదుపాయాలను అందించడంలో గ్రామ పంచాయతీల సహకారం గురించి వివరించారు. అలాగే,నాబార్డ్ జిల్లా . మేనేజర్ వ్యవసాయం, అనుబంధ రంగాలు మరియు గ్రామీణాభివృద్ధికి సంబంధించిన వివిధ సబ్సిడీ పథకాలు, బ్యాంకు రుణ సదుపాయాలు, అర్హత ప్రమాణాలు మరియు అందుబాటులో ఉన్న ఆర్థిక సహాయ అవకాశాల గురించి వివరించారు. ముఖ్యంగా అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం కింద అర్హులైన రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు వ్యవసాయ పారిశ్రామికవేత్తలు మరియు ఇతర అర్హ సంస్థలు గిడ్డంగులు, శీతల గిడ్డంగులు, పంటల నిల్వ సదుపాయాలు, ప్రాథమిక ప్రాసెసింగ్ కేంద్రాలు వంటి వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పొందగలిగే రుణ సదుపాయాలు, వడ్డీ రాయితీ మరియు పథకం నిబంధనల గురించి సమగ్రంగా వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ పథకాలు, బీమా, పెన్షన్ మరియు వ్యవసాయ రుణ సదుపాయాలు చేరేలా బ్యాంకు అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, అర్హులైన లబ్ధిదారులను బ్యాంకింగ్ సేవలతో అనుసంధానం చేయడం మరియు గ్రామీణ ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, పట్టుదలతో కృషి చేయాలి

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజాతీర్పు) సిరిసిల్ల అక్టోబర్ 29

విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటిని సాధించేందుకు పట్టుదలతో, క్రమశిక్షణతో, నిరంతరం కృషి చేయాలని సిరిసిల్ల రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గడ్డం మేఘన అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, గీతానగర్ లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు నీరజ సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా "సురక్షిత్ బచ్పన్ అభియాన్" పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాఠశాలల స్థాయి అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పోక్సో చట్టం ప్రకారం, పిల్లలపై లైంగిక వేధింపులు లేదా అనుచిత ప్రవర్తనకు సంబంధించిన సంఘటనలు జరిగినప్పుడు వాటిని నిర్భయంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, బాధిత పిల్లలకు తక్షణ రక్షణ, న్యాయ సహాయం అందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. పిల్లలపై లైంగిక నేరాలు జరిగినప్పుడు వాటిని దాచిపెట్టకుండా, చట్టప్రకారం సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, బాధిత పిల్లల వ్యక్తిగత వివరాల గోప్యతను కాపాడుతూ వారికి మానసిక ధైర్యం, భరోసా కల్పించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, కళ్యాణి, కుంట శ్రీనివాస్, హెచ్ఎం తిరుపతి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాగ్దేవి కళాశాలలో రక్తదాన శిబిరని నిర్వచించిన పోలీసులు

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



'పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా,వరంగల్ సీపీ ఎన్.శ్వేత ఐపీఎస్ మార్గదర్శకత్వంలో మామునూరు సబ్ డివిజన్ పోలీసు లు ఎంజీఎం ఆసుపత్రి వైద్యుల సహకారంతో బొల్లిగుంట వాగ్దేవి కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 150 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరాన్ని వరంగల్ తూర్పు జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ప్రారంభించినారు. రక్తదాతలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వారు పండ్లు, పండ్ల రసాలు ఇతర అల్పాహార పదార్థాలను అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ, సమాజ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ అని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అండగా నిలిచేందుకు యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చి రక్తదానం చేశారన్నారు ఈ కార్యక్రమంలో మామునూరు ఏసీపీ ఎన్. వెంకటేష్, ఎంజీఎం ఆసుపత్రి వైద్య బృందం. వాగ్దేవి కళాశాల ఫార్మ్‌డీ ప్రిన్సిపాల్ కమల్ యాదవ్, మామునూరు, ఏనుమాముల, గీసుకొండ సీఐ లు , సంగెం పర్వతగిరి, ఏనుమాముల,, మామునూరు ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి రౌడీషీటర్ల ఇళ్లలో తనిఖీలు కౌన్సెలింగ్

- చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
- మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్

(వీ వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 29

రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మంచిర్యాల పోలీసులు గురువారం అర్ధరాత్రి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తిలక్‌నగర్‌లో రౌడీషీటర్ల ఇళ్లను మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, ఏసీపీ ఆర్.ప్రకాష్, ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రౌడీషీటర్ల ప్రస్తుత పరిస్థితి,వారి కార్యకలాపాలు, ప్రవర్తన తదితర అంశాలను పోలీసులు పరిశీలించారు. అనంతరం వారితో మాట్లాడి కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా, చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంతమైన జీవనం కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా డీసీపీ ఎ.భాస్కర్ మాట్లాడుతూ.. రౌడీషీటర్లు ఎట్టి పరిస్థితుల్లో నూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.నేర కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని స్పష్టం చేశారు.రౌడీషీటర్ల ప్రవర్తనలో మార్పు వచ్చి, భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో,జీవిస్తే, నిబంధనల ప్రకారం వారి రౌడీషీట్లను తొలగించే అంశాన్ని పరిశీలించడం జరుగుతుందని, చట్ట వ్యతిరేకంగా, గోడవలు, బెదిరింపులకు పాల్పడడం, శాంతి భద్రత లకు పాల్పడితే రౌడీ షీటర్స్ ఓపెన్ చేయడం జరుగుతుందనీ డీసీపీ తెలిపారు.అదేవిధంగా, ఎవరైనా రౌడీషీటర్ తిరిగి నేర కార్యకలాపాలకు పాల్పడినా, అసాంఘిక శక్తులతో సంబంధాలు కొనసాగించినా, ప్రజలకు ఇబ్బందులు కలిగించినా లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని డీసీపీ పేర్కొన్నారు. రౌడీషీటర్ల కదలికలు, వారి ప్రవర్తనపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం ప్రజలకు తెలిసినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని డీసీపీ సూచించారు.ప్రజల సహకారంతో నేరరహిత, ప్రశాంతమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

విద్యాసంస్థలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(వీ వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) అక్టోబర్ 29

ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. వంటశాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసరాలను వినియోగించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రేకులగూడలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను మండల పంచాయతీ అధికారి సబ్దర్ అలీతో కలిసి సందర్శించి, పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలించారు. తాండూర్ మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న డి.ఎ. జుగా వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, నూతనంగా నిర్మిస్తున్న భోజనశాల పనులను పరిశీలించారు. వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వంటశాలను తనిఖీ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన సందర్భంగా, విద్యార్థులకు సరైన విద్యా వాతావరణం కల్పించడంలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించి, సంబంధిత స్పెషల్ ఆఫీసర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం బెల్లంపల్లిలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనుల పురోగతిని పరిశీలించి, నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. భూభారతి, భూదాన్ భూములు, రెవెన్యూ సంబంధిత అంశాలు తదితర అంశాలపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని, చేపట్టిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బిచ్కుండలో ఘనంగా ముగిసిన జిల్లా క్రికెట్ టోర్నమెంట్

బిచ్కుంద/ అక్టోబర్29(ప్రజా తీర్పు)

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో బిచ్కుంద లో నిర్వహించిన జిల్లా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రశాంతంగా ముగిశాయి.దాదాపు 13 రోజులుగా జరిగిన క్రికెట్ మ్యాచ్ లో సుమారు 56 మ్యాచ్ లు తలపడ్డాయి. బుధవారం బిచ్కుంద మేనేజ్మెంట్ టీమ్ తో హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో కొత్తబాద్ క్రికెట్ టీమ్ ఘన విజయం సాధించింది. విన్నర్ టీమ్ కు 40 వేల రూపాయల ప్రైజ్ మనీ, రన్నర్ టీమ్ కు 20 వేల రూపాయల ప్రైజ్ మనీని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జుక్కల్ నియోజకవర్గ ఇంచార్జి జాదవ్ ఈశ్వర్ జిల్లా,రాష్ట్ర కార్యవర్గ నాయకులు అందించారు. టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి ఒక ఆటగాడిని అభినందించి ఆటగాళ్లకు తన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

నంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలు స్వాధీనం

- కేసుల నమోదు, జరిమానాల విధించిన ట్రాఫిక్ పోలీసులు

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయడం, రహదారి భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా నంబర్ ప్లేట్లు లేకుండా ప్రయాణిస్తున్న 26 ద్విచక్ర వాహనాలను గుర్తించి నిబంధన ప్రకారం స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వాహనదారులపై కేసులు నమోదు చేసి, నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి వాహనానికి చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్‌ను తప్పనిసరిగా అమర్చుకోవాలని స్పష్టం చేశారు. నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం మోటారు వాహన చట్ట నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. ఇలాంటి వాహనాలు ప్రమాదాలకు లేదా నేరాలకు పాల్పడిన సందర్భాల్లో వాటిని గుర్తించడం పోలీసులకు కష్టతరమవుతుందని పేర్కొన్నారు. వాహనదారులందరూ నిబంధనలకు అనుగుణంగా నంబర్ ప్లేట్లు అమర్చుకొని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణ, ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించడం లక్ష్యంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామనీ తెలిపారు. ఈ తనిఖీల్లో హనుమకొండ కాజీపేట వరంగల్ సీఐలు ప్రవీణ్ కుమార్, వెంకన్న, సుజాతతో పాటు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



నాగుసానిపల్లి ఉమా కేదారేశ్వర స్వామి ఆలయంలో మాధవ నంద సరస్వతీ స్వామి ప్రత్యేక పూజలు

పాపన్నపేట/మెదక్ అక్టోబర్ 29, (ప్రజా తీర్పు ప్రతినిధి):

పాపన్నపేట మండల పరిధిలోని నాగుసానిపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ ఉమా కేదారేశ్వర స్వామి క్షేత్రంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవ నంద సరస్వతీ స్వామివారు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ పరమాత్ముడి సేవకు మించిన సేవ మరొకటి లేదని అన్నారు. ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో భగవంతుడిని పూజించడం వల్ల ఆయన కృప భక్తులపై ఉంటుందని పేర్కొన్నారు. భగవంతుడిపై విశ్వాసంతో ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని సూచించారు. ప్రత్యేక పూజల సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాబన్న గుప్తా దంపతులు స్వామివారికి పాదపూజ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, శ్యాంసుందర్ శర్మ, రామ్ శర్మ, రఘు శర్మ, పార్న నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి, పార్న శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మాధవరెడ్డి, ఎర్రం రవీందర్, బెజగం రవీందర్, పల్లె సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

క్రాస్ కంట్రీ 10కే రన్నింగ్‌లో ప్రబుదాస్‌కు ద్వితీయ స్థానం

యూనివర్సిటీ గేమ్స్‌లో సత్తా చాటిన ప్రబుదాస్

ములుగు జిల్లా అక్టోబర్ 29 (ప్రజా తీర్పు ప్రతి నిధి):



యూనివర్సిటీ గేమ్స్‌లో భాగంగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వేదికగా నిర్వహించిన క్రాస్ కంట్రీ 10 కిలోమీటర్ల రన్నింగ్ పోటీల్లో కాకతీయ ప్రభుత్వ కళాశాల, హనుమకొండ విద్యార్థి బొమ్మరబోయిన ప్రబుదాస్ ద్వితీయ స్థానం సాధించాడు.

ఈ పోటీల్లో ప్రబుదాస్ ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచి కళాశాలకు, తన స్వగ్రామానికి మంచి పేరు తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, తోటి విద్యార్థులు ప్రబుదాస్‌ను అభినందించారు. ప్రబుదాస్ ములుగు జిల్లా, మల్లంపల్లి మండలం, దేవానగర్ గ్రామానికి చెందినవాడు. అతని తల్లిదండ్రులు సమ్మయ్య, కోమల. క్రీడలపై ఆసక్తితో నిరంతరం సాధన చేస్తూ యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



వాగ్దేవి కళాశాలలో రక్తదాన శిబిరని నిర్వచించిన పోలీసులు

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

'పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా,వరంగల్ సీపీ ఎన్.శ్వేత ఐపీఎస్ మార్గదర్శకత్వంలో మామునూరు సబ్ డివిజన్ పోలీసు లు ఎంజీఎం ఆసుపత్రి వైద్యుల సహకారంతో బొల్లిగుంట వాగ్దేవి కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 150 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ శిబిరాన్ని వరంగల్ తూర్పు జోన్ డీసీపీ అంకిత్ కుమార్ ప్రారంభించినారు. రక్తదాతలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వారు పండ్లు, పండ్ల రసాలు ఇతర అల్పాహార పదార్థాలను అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ, సమాజ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రక్తదానం అనేది ప్రాణాలను కాపాడే గొప్ప మానవతా సేవ అని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అండగా నిలిచేందుకు యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చి రక్తదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసీపీ ఎన్. వెంకటేష్, ఎంజీఎం ఆసుపత్రి వైద్య బృందం. వాగ్దేవి కళాశాల ఫార్మ్‌డీ ప్రిన్సిపాల్ కమల్ యాదవ్, మామునూరు, ఏనుమాముల, గీసుకొండ సీఐ లు , సంగెం పర్వతగిరి, ఏనుమాముల,, మామునూరు ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అదనపు సంపద ఎలా వచ్చిందో నిందితులే చెప్పాలి



ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని ప్రాసిక్యూషన్ నిరూపించినట్లయితే ఆ అదనపు సంపదను ఎలా ఆర్జించారో వివరించాల్సిన బాధ్యత నిందితుడిపైనే ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అతని ఆస్తుల గురించి దర్యాప్తు సంస్థలు అంతులేని అన్వేషణ సాగించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఆధారాలతో నిరూపించే బాధ్యత నిందితుడిపైనే ఉంటుందని జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సంజీవ్ సచ్‌దేవాలతో కూడిన ధర్మాసనం బుధవారం పేర్కొంది. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో దోషిగా తేలిన కేరళ మాజీ ప్రభుత్వ అధికారి వీ గోపాలకృష్ణన్ అప్పీల్‌ను కొట్టేస్తూ ఈ తీర్పు వెలువడింది.



మంచిర్యాల : అర్హులైన ప్రతి ఒక్కరికీ డిజిటల్ రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్.

(అరికిల్ల జయకుమార్,ప్రజాతీర్పు మంచిర్యాల)అక్టోబర్ 29

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 02, 10వ డివిజన్లలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ దర్ని మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలంటే తెల్ల రేషన్ కార్డు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టడం ద్వారా ప్రజలకు మరింత పారదర్శకంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని మేయర్ తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రాచకొండ గోపాల్ రావు, ఎండీ ఖలీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కరెంట్ మోటార్ల చోరీ కేసులను ఛేదించిన రూరల్ పోలీసులు

ఇద్దరు నిందితుల అరెస్ట్.. 3 మోటార్లు, ఆటో స్వాధీనం

(జక్కుల శ్రీకాంత్, ప్రజా తీర్పు ప్రతినిధి) అక్టోబర్ 29



కరీంనగర్: కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, మానకొండూరు మండలాల్లో కరెంట్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్ల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి మూడు కరెంట్ మోటార్లు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు సాయికుమార్ (28), వజీద్ పాషా (24) ఆటో డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. వీరిద్దరూ రాత్రి సమయాల్లో ఆటోలో తిరుగుతూ ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్లు, వ్యవసాయ బావుల వద్ద ఉన్న కరెంట్ మోటార్లను చోరీ చేసేవారు. అనంతరం వాటిని గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయించి, వచ్చిన డబ్బును జల్సాలకు ఖర్చు చేసేవారు. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా కరెంట్ మోటార్ల చోరీలు జరుగుతుండటంతో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా, చోరీలకు పాల్పడినట్లు అంగీకరించారని పోలీసులు తెలిపారు. నిందితులపై కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, మానకొండూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఎనిమిది దొంగతనం కేసులు నమోదైనట్లు గుర్తించారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి వెల్లడించారు.



విద్యాసంస్థల్లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) అక్టోబర్ 29

ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం తాండూర్ మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న డి.ఎ. జుగా వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని, విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.అనంతరం తాండూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, నూతనంగా నిర్మిస్తున్న భోజనశాల పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వంటశాలను తనిఖీ చేసి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు.పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన సందర్భంగా విద్యార్థులకు సరైన విద్యా వాతావరణం కల్పించడంలో నిర్లక్ష్యం ఉన్నట్లు గుర్తించారు. దీంతో సంబంధిత స్పెషల్ ఆఫీసర్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఇంద్రవెల్లి సభను విజయవంతం చేయాలి

టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కుందూరు దేవేందర్ రెడ్డి

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) అక్టోబర్ 29



సూర్యాపేట: నేడు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి లో నేడు శుక్రవారం జరిగే తెలంగాణ రక్షణ సేన పార్టీ పాంచజన్య బహిరంగ సభను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కుందూరు దేవేందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ సభకు తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత హాజరవుతున్నారని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా అధినాయకురాలు ముందుకెళ్తున్నారని తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేసి విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు. ఈ సభకు జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

2027 గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్
- మంథని పుష్కర ఘాట్ అభివృద్ధికి రూ.23 కోట్లు.. గౌతమేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.10 కోట్లు

మంథని, అక్టోబర్ 29(ప్రజాతీర్పు)



2027లో జరిగే గోదావరి పుష్కరాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతోందని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ తెలిపారు. పుష్కరాలకు మరో ఎనిమిది నెలల సమయం మాత్రమే ఉండటంతో అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గురువారం దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథనిలోని గోదావరి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. పుష్కర ఘాట్ పునర్నిర్మాణం, విస్తరణ పనుల పురోగతితో పాటు ఆలయ అభివృద్ధి పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శైలజ రామయ్యార్ మాట్లాడుతూ.. మంథనిలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున టైర్-1 కింద అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పుష్కర ఘాట్ పునర్నిర్మాణం, విస్తరణ కోసం ప్రభుత్వం రూ.23 కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ఘాట్‌ను విస్తరించి అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. కాశీ తరహాలో మంథనిలో ప్రతిరోజూ సాయంత్రం గోదావరి నదికి సప్త హారతులు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మంథనితో పాటు ఓదెల, రామగుండం ప్రాంతాల్లోనూ చిన్న పుష్కర ఘాట్లను ఏర్పాటు చేసి భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించనున్నట్లు వివరించారు. రూ.10 కోట్లతో గౌతమేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం మంథనిలోని గౌతమేశ్వర స్వామి ఆలయాన్ని రూ.10 కోట్ల వ్యయంతో ఆగమశాస్త్ర నిబంధనలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు శైలజ రామయ్యార్ తెలిపారు. ఆలయ పవిత్రత, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పుష్కర ఘాట్ అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, కాంట్రాక్టర్ ఎంపిక కూడా పూర్తయినందున త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి పుష్కర ఘాట్ పనులు పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములు, రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్, ఎమ్మార్వో ఆరిపోద్దిన్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, సీఐ బుద్దే స్వామి, కాంట్రాక్టర్ శ్రీరామ్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాయపర్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన వరంగల్ సీపీ

ప్రజా తీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ వెస్ట్ జోన్ పరిధిలోని రాయపర్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. రాయపర్తి పోలీస్ స్టేషన్‌హౌస్ ఆఫీసర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ కమిషనర్ కి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అలాగే స్టేషన్ సిబ్బందికి వ్యక్తిగతంగా మంజూరైన కిట్‌లను , స్టేషన్ రికార్డులు, స్టోర్ గదులను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై శాఖాపరమైన అంశాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న సైబర్ నేరాల, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీ షీటర్లు, పెట్రోలింగ్ తదితర అంశాలపై స్టేషన్ ఎస్ఐ రాజేందర్ ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, చట్టబద్ధంగా, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం, భద్రత, భరోసా పెంపొందేలా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని, విధుల నిర్వహణలో ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి తావు ఉండకూడదని, పారదర్శకత, జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అలాగే డయల్-112 కాల్స్‌పై వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి త్వరగా చేరుకొని బాధితులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బందికి వ్యక్తిగతంగా లేదా విధుల నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా తన దృష్టికి తీసుకురావాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఎసిపి అంబటి నరసయ్య, వర్ధన్నపేట సీఐ వై సంజీవరావు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పందిల్ల టోల్‌గేట్ వద్ద ప్రమాదం.. తప్పిన ప్రాణనష్టం

- అసంపూర్తి పనులపై ప్రయాణికుల ఆందోళన

హుస్నాబాద్ అక్టోబరు 29 రవీందర్ ప్రజా తీర్పు

హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న టోల్‌గేట్ సమీపంలో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు గుంతలమయంగా ఉండటంతో అటుగా వెళ్తున్న స్విఫ్ట్ కారు ప్రమాదానికి గురైంది. కారులో ప్రయాణిస్తున్న దంపతులకు స్వల్ప గాయాలు కాగా, ప్రాణాపాయం తప్పింది. కారు తీవ్రంగా దెబ్బతింది.టోల్‌గేట్ నిర్మాణ పనులు పూర్తికాకపోవడం, రోడ్డుపై గుంతలు ఉండటం, హెచ్చరిక బోర్డులు సరిగా ఏర్పాటు చేయకపోవడం ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు, వాహనదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని, నిర్మాణ పనుల వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



ఆఫీసు చుట్టూ తిరిగిన అధికారులు పట్టించుకోవడం లేదు

హుస్నాబాద్ అక్టోబర్ 29 రవీందర్ ప్రజా తీర్పు

ఎక్సైజ్ ఆఫీసు చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులకు సమస్యలు విన్నవించేందుకు వెళ్లగా అక్కడ ఎక్సైజ్ సిబ్బంది నిర్లక్ష్యమైన సమాధానం ఇవ్వడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ, హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలోని కోహెడ మండలంలో వర్కోల్ గ్రామానికి చెందిన వెల్ది పరిశరములు గౌడ్ నాలుగు సంవత్సరాల క్రితం తాటి చెట్టునుండి పడి ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపులు చూస్తున్న అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదని,ఇదే ఎక్సైజ్ అధికారులు శ్రీనివాస్ మూర్తి ఎక్సైజ్ సూపరిండెంట్ ఉన్నప్పుడు ఇతనిని సిబ్బందిని ఇచ్చి గవర్నమెంట్ హాస్పిటల్ కు పంపి టెస్టు చేసి హాస్పిటల్ నుండి సర్టిఫికెట్ తీసుకొని ఇచ్చినా ఇంతవరకు సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వాళ్లకి అడిగిన పత్రాలు అన్ని సమర్పించిన ఇంతవరకు ఎక్స్గ్రేషియా అందలేదని అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల సామాన్యుడు బలవుతున్నాడని ఆరోపించారు. గీత కార్మికులకు పెన్షన్ కోసం వచ్చిన అప్రూవల్ లిస్ట్ మరొక్కసారి వెరిఫికేషన్ అంటూ కాలయాపన చేస్తున్నారని, ఎక్సైజ్ అధికారులు చూడాల్సిన, గీత కార్మికుని ఆధార్ కార్డు, ఐడి కార్డు, ప్రజెంట్ లైసెన్సు, అన్నీ ఉన్న అప్రూవల్ లిస్ట్ లో పేరు తప్పు ఉన్నందున అది సరి చేయవలసింది మండల పరిషత్ అధికారులు కానీ ఎక్సైజ్ అధికారులు గీత కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు.వెంటనే గీతా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామని చెప్పారు.



అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన కళాశాల విద్యార్థి

అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ చెన్నూరి గంగాధర్

హుస్నాబాద్ అక్టోబర్ 29 రవీందర్ ప్రజా తీర్పు

సిద్దిపేట జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో అండర్-19 విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి రిశ్వంత్ ప్రతిభ చాటాడు.ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) హుస్నాబాద్ విద్యార్థి జి. రిశ్వంత్ ను కళాశాల ప్రిన్సిపాల్ చెన్నూరి గంగాధర్ మరియు అధ్యాపక బృందం అభినందించారు. 2026 అక్టోబర్ 26న సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న క్రీడాకారులతో పోటీపడి జి. రిశ్వంత్ 400 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. క్రీడల పట్ల ఆసక్తి, నిరంతర సాధన, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించడం పట్ల కళాశాల బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ చెన్నూరి గంగాధర్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు.క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమయపాలన, పట్టుదల మరియు జట్టుస్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని కళాశాలకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చదువుతో పాటు క్రీడలకు కూడా కళాశాల ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జి. రిశ్వంత్ సాధించిన ఈ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.



భారత్‌కు అడ్డుందా.. నేడు న్యూజిలాండ్‌తో నాలుగో టీ20.. మధ్యాహ్నం 12.30 నుంచి సోనీస్పోర్ట్స్‌లో

వరల్డ్ నంబర్ వన్ బ్యాటర్ అభిషేక్ వర్మ, బీహార్ బుడ్డోడు వైభవ్ సూర్యవంశీ వీరబాదుడుతో వెల్లింగ్టన్ మైదానంలో 199 పరుగుల భారీ లక్ష్యాన్ని 13.2 ఓవర్లలోనే ఊదేసి సంచలనం సృష్టించిన టీమిండియా.. న్యూజిలాండ్ గడ్డపై మరో పరుగుల సునామీకి సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఇప్పటికే 3-0తో సొంతం చేసుకున్న భారత్ వైట్ వాష్ పై కన్నేసింది. శుక్రవారం ఈడెన్ పార్క్ స్టేడియంలో జరిగే నాలుగో టీ20లోనూ న్యూజిలాండ్‌ను చిత్తుచేయాలనే లక్ష్యంతో ఉంది. ఆక్లాండ్ మైదానం చిన్న బాండరీలకు పేరుగాంచింది. ముఖ్యంగా స్ట్రెయిట్ బౌండరీ చాలా తక్కువ దూరం ఉంటుంది. దాంతో వెల్లింగ్టన్‌లో 35 బంతుల్లోనే విధ్వంసకర శతకంతో చెలరేగిన అభిషేక్, సూర్యవంశీ దూకుడును అడ్డుకోవడం కివీస్ బౌలర్లకు పెద్ద సవాలుగా మారనుంది. రికార్డు స్థాయిలో దాదాపు 40 వేల మంది ప్రేక్షకులతో కిక్కిరిసిపోనున్న మైదానం భారత బ్యాట్ వీరుల మెరుపులతో మరోసారి పరుగుల వరదతో తడిసిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

మలింగ, పరాస్‌కు ముంబై టాటా



ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్లలో ఒకటిగా ఉన్నా గత మూడు సీజన్లుగా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేకపోతున్న ముంబై ఇండియన్స్‌లో కోచింగ్ సిబ్బంది ప్రక్షాళన కొనసాగుతోంది. ఇప్పటికే చీఫ్ కోచ్ జయవర్ధనేను తొలగించి కీరన్ పొలార్డ్‌కు ఆ బాధ్యతలు అప్పగించిన ముంబై.. తాజాగా బౌలింగ్ కోచ్‌లు లసిత్ మలింగ, పరాస్ మంబ్రేతో పాటు ఫీల్డింగ్ కోచ్ కార్ల్ హాప్కిన్సన్‌కూ టాటా చెప్పింది. హాప్కిన్సన్ స్థానంలో టి. దిలీప్‌ను ఫీల్డింగ్ కోచ్‌గా నియమించనున్నట్టు సమాచారం. కొత్త బౌలింగ్ కోచ్‌లపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

దివ్యాంగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

సోషల్ జస్టిస్ పార్టీ ధర్నాలో వక్తల పిలుపు.

(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) అక్టోబర్, 29:



తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. బుధవారం నాడు సోషల్ జస్టిస్ పార్టీ దివ్యాంగ విభాగం అధ్యక్షులు ఎం ఎస్ యాదవ్ అధికార ప్రతినిధి సిహెచ్ వేణు గౌడ్, కార్యదర్శి ధనలక్ష్మి ఆధ్వర్యంలో మలక్ పేటలోని దివ్యాంగ సంక్షేమ డైరెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నాలో బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ టీ. చిరంజీవులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, రాష్ట్ర ఇన్చార్జి కెవి గౌడ్, ఉపాధ్యక్షులు రాఘవేందర్ ముదిరాజ్, కార్యదర్శి ఏర్పుల బాలస్వామి, రేరా విభాగం అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు బానోతు శ్రీను నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమము, అభివృద్ధి విస్మరించడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులు తమ హక్కులు సాధించేంతవరకు ఆందోళన కొనసాగించాలని హితవు చెప్పారు. రాష్ట్రంలో అవమానవీయ సర్కార్ ఉందని కనీసం మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల బడ్జెట్ కాంట్రాక్టులకు కమిషన్లు వచ్చే వాటి కేటాయిస్తున్నారని విమర్శించారు సంక్షేమ శాఖలను నీరు కారుస్తున్నారని ఆవేదన చేశారు. గవర్నర్ కోటాలో దివ్యాంగుల ఎమ్మెల్సీగా నామినేట్ చేయాలని ఆయనకు ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వమే మానసిక వైకల్యంతో ఉందని విమర్శించారు. దివ్యాంగుల సమస్యల పట్ల కళ్ళుండి చూడలేని కబోది సర్కార్ ఉంది అని విమర్శించారు. మూడున్నర లక్షల కోట్ల బడ్జెట్లో కేవలం ఐదు కోట్లు ఖర్చు చేయడం అత్యంత దారుణమైన విషయమని ఆయన ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దివ్యాంగులు చేపట్టిన ఏ ఉద్యమానికైనా తామ పూర్తిస్థాయి మద్దతు ఉంటుంది అని, ప్రభుత్వం మెడలు వంచి దివ్యాంగుల హక్కులు సాధిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ధర్నా అనంతరం దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన దివ్యాంగులు..ఈ కార్యక్రమంలో బి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ , రాష్ట్ర దివ్యాంగ్ విద్యార్థి విభాగం అధ్యక్షులు బండి శ్రీనివాస్, దివ్యాంగుల రాజ్యాధికార ఫోరం అధ్యక్షులు వంశరాజు రామచంద్ర, టివి హెచ్ ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్, మహిళా సాధికారత అధ్యక్షులు రాజ్యలక్ష్మి, మరుగుజ్జుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్, ఫెడ్ కార్యదర్శి చెరుకు నాగభూషణం, విశ్వవిద్యాలయాల దివ్యాంగుల పూరమ్ అధ్యక్షులు డాక్టర్ అశోక్, సీనియర్ ఉద్యమకారులు నల్గొండ శ్రీనివాస్, తీవ్ర వైకల్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి, వికలాంగుల వాయిస్ పత్రికా అధినేత షణ్ముఖరావు, గురుమూర్తి, భిక్షపతి యాదవ్, పాండు యాదవ్, నాగేంద్ర గౌడ్, స్వప్న దివ్య లక్ష్మి, గోపాల్ రెడ్డి, మల్లయ్య, బిజెపి వికలాంగ విభాగం నాయకులు కరుణాకర్ పురుషత్, భాస్కర్, కే వెంకటేశ్వర్లు, రవీందర్, మోజస్ నాగేందర్ గౌడ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020